# కరీంనగర్ వార్త

గురువారం 22, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## బిజెపి శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




16లో...

# కరంటోళ్ల స్మార్ట్ చోరీ

## స్క్రాప్ చోరీకి ఖతర్నాక్ స్కెచ్

ఇనుమును అమ్మేసుకున్న
ఇంటి దొంగలు
స్మార్ట్ సిటీ సాక్షిగా
రూ. 16 కోట్ల
స్క్రాప్ మాయం
తిలా పాపం తలా
పిడికెడులా అందరికీ వాటాలు
వార్త పరిశీలనలో
వెలుగుచూసిన
కరంటోళ్ల కక్కుర్తి

వార్త ప్రత్యేకం




2వ పేజీలో...

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త

**కరంటోళ్ల ఖతర్నాక్ చోరీ ఇది... ఎన్‌పిడిసిఎల్‌లో ఇనుమును అమ్మేసుకున్న బడా చోర్‌ల భాగోతమిది. రూ.16 కోట్ల విలువైన స్క్రాప్‌ను గుట్టుచప్పుడు కాకుండా అమ్మేసుకొని వాటాలు పంచుకున్న ఇంటి దొంగల దుస్సాహసమిది. స్మార్ట్ సిటీలో భాగంగా తొలగించిన విద్యుత్ స్తంభాలు.. కండక్టర్లు మాయం కావడంపై వార్త దినపత్రిక తీగలాగగా వైట్ కాలర్ దొంగల గుట్టు రట్టయింది.**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో స్మార్ట్ సిటి పనుల్లో భాగంగా కరెంట్ పోల్స్,కండక్టర్స్‌ను తొలిగించేందుకు మున్సిపల్ అధికారులు టర్న్ కీ బేసిక్ కింద వర్క్ చేశారు. అందులో మున్సిపాలిటీలో ఉన్న పాత ఐరన్ విద్యుత్ పోల్స్‌ను, కండక్టర్‌లను తొలగించి కరీంనగర్‌లోని ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు అప్పజెప్పాల్సి ఉంటుంది. కానీ గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ సిటి పనుల్లో భాగంగా కరెంట్ పోల్స్‌ను తొలగిస్తూ వాటిని గుట్టు చప్పుడు కాకుండా స్క్రాప్‌కు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. మున్సిపాలిటీ, ఎన్‌పిడిసిఎల్ అధికారులు కుమ్మక్కై ఈ భారీ స్కామ్‌కు తెరలేపారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన

# సర్దార్ రవీందర్ సింగ్



16లో...

**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్ సింగ్ పదవి బాధ్యతలు చేపట్టారు. బుధవారం హైదరాబాద్‌లోని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కార్యాలయంలో, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

# కూలీ డబ్బులకై ఎదురుచూపులు




హరితహారం, పట్టణ ప్రగతిలో చేసిన పనులు
కూలీలకు, ట్రాక్టర్, జేసిబిలకు అందని బిల్లులు
కలెక్టర్ కార్యాలయంలో
సమగ్ర నివేదిక కోరినా ఫలితం శూన్యం
రెండు సంవత్సరాల నుండి దాటవేస్తున్న అధికారులు
బాధితులు కార్యాలయాల చుట్టుతిరిగినా
ఫలితం శూన్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం, పట్టణ ప్రగతి కార్యక్రమాలు విజయవంతం కావాలని అధికారులతో పాటు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా విధులు నిర్వర్తించి పట్టణ ప్రగతి, హరితహారం కార్యాక్రమాలు విజయవంతం చేశారు. కాని జగిత్యాల మున్సిపాలిటీలో మాత్రం కూలీలతో, యంత్రాలతో పనులు చేయించుకున్నారు.

8లో..

# కరంటోళ్ళ స్మార్ట్ చోరీ

**మొదటి పేజీ తరువాయి...**

మున్సిపాలిటీ అధికారులు తొలగించిన కరెంట్ పోల్స్,కండక్టర్‌ను తిరిగి స్క్రాప్ కింద జిల్లా కేంద్రంలోని ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు అప్పజెప్పాల్సి ఉన్నప్పటికి,అవేమి అక్కడ కనిపించడం లేదు.కరీంనగర్ టౌన్ 1 విద్యుత్ ఎఈ నుంచి టౌన్ 9 ఎఈ వరకు అందరు వర్క్ ఆడర్స్ ఓపెన్ చేసి,స్క్రాప్‌ను స్టోర్‌లో అప్పజెప్పాల్సి ఉంటుంది.కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ ఎఈలు ఎవరు కూడా ఇప్పటివరకు వర్క్ ఆడర్స్ ఓపెన్ చేయకపోవడం గమనార్హం.అంతే కాకుండా వర్క్ ఆడర్స్ కూడా ఎవరు తీసుకోవడం లేదనే సమాచారం బయట చక్కర్లు కొడుతుంది.ఎందుకంటే ఇప్పటి వరకు తొలగించిన ఐరన్ కరెంట్ పోల్స్,కండక్టర్స్ స్క్రాప్ మొత్తం బయట అమ్ముకొని అధికారులు సొమ్ముచేసుకున్నారు.అందులో ఎవరి వాటా ఎంత అని తేల్చాల్సింది ఉన్నతాధికారులే.మూడు సంవత్సరాల నుంచి స్క్రాప్ స్టోర్‌కు చేరాడం లేదు,దీంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు యాభై కోట్ల పైనే నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ,మున్సిపాల్ కమీషనర్ కనుసన్నాల్లోనే ఈ వ్యవహారమంత కొనసాగినట్లు తేటా తెల్లమవుతుంది.మూడు సంవత్సరాలు గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి,సొమ్మును వారీ ఖాతాల్లో జమ చేసుకున్నారు.ఈ విషయం బయటికి చెప్తే ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి తప్పదనే ఉద్దేశ్యంతో కింది స్థాయి సిబ్బంది ఎవ్వరు నోరు మెదపడం లేదు.ఈ విషయం ఎక్కడ బయటకు చెప్పకూడదని కొంత మంది విద్యుత్ ఎఈలను కూడా ఆ శాఖ ఉన్నతాధికారి బయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**స్క్రాప్ ఎంత...అమ్మితే వచ్చే సొమ్మెంత...?**

కరీంనగర్ మున్సిపాలిటీ స్మార్ట్ సిటి వర్క్‌లో బాగంగా ఇప్పటి వరకు తొలగించిన ఐరన్ కరెంట్‌పోల్స్,కండక్టర్,ఇతర సామాగ్రీ స్క్రాప్ వివరాలు ఇలా ఉన్నాయి..అందులో ఐరన్ కరెంట్‌పోల్స్,ఇతర సామాగ్రి సంబంధించి సుమారు 62 వేల కిలోల స్క్రాప్‌ను,కండక్టర్‌కు సంబంధించిన 25 వేల స్క్రాప్‌ను అధికారులు గుర్తించారు.కాని స్మార్ట్ సిటి పనుల్లో బాగంగా తొలగించిన ఈ స్క్రాప్ ఇప్పటి వరకు మున్సిపాలిటీ అధికారులు,కాంట్రాక్టర్ల నుంచి ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు చేరాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఈ స్క్రాప్ విలువ ఇప్పుడున్న మార్కెట్ రేటు ప్రకారం దాదాపు 16 కోట్ల రూపాయల పైమాటే.బాధ్యతయుతంగా ఉండాల్సిన అధికారులే గుట్టు చప్పుడు కాకుండా ఈ స్క్రాప్‌ను ఎక్కడికి తరలించి,సొమ్ముచేసుకున్నారో వారికే తెలియాలి మరి.. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన దాదాపు 16 కోట్ల ఈ భారీ స్కామ్‌లో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(ఎన్‌పిడిసిఎల్)అధికారులు,మున్సిపాల్ అధికారుల వాటా ఎంత అనేది ఉన్నతాధికారులు నిగ్గు తేల్చాల్సింది అని పలువురు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికి,ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ చేపట్టినట్లైతే,ఈ స్కామ్‌లో ఎవరి పాత్ర ఎంత,ఎవరు సూత్రదారులు,ఎవరెంత దోచుకున్నారు అనే విషయాలు బయటికి వస్తాయి.రాష్ట్ర ప్రభుత్వం,ఆ శాఖల ఉన్నతాధికారులు ఈ స్కామ్‌పై ఎలా స్పందిస్తారో ఇక వేచి చూడాల్సిందే మరీ. ఈ విషయంపై వివరణ కోరేందుకు వార్త విలేకరి,మున్సిపాల్ కమిషనర్‌ను సంప్రదించేందుకు ప్రయత్నం చేసినప్పటికి ఆయన స్పందించలేదు.







**అన్ని వర్క్ ఆర్డర్స్ తీసుకుంటున్నాం:**

**కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ గంగాధర్.**

కరీంనగర్ స్మార్ట్ సిటి పనుల్లో బాగంగా తొలగించిన విద్యుత్ పోల్స్,కండక్టర్స్ స్క్రాప్‌కు సంబంధించిన వర్క్ ఆర్డర్స్ తీసుకుంటున్నాం.ప్రతి పదిహేను రోజులకు ఒకసారి మున్సిపాల్,విద్యుత్ అధికారులతో జాయింట్ మీటింగ్ జరుగుతుంది.అందులో చర్చించి పనులు పూర్తి కాగానే,వర్క్ ఆర్డర్స్ క్రియేట్ చేసి స్క్రాప్‌ను స్టోర్‌కు తరలిస్తున్నాము.

# శ్రీరాముడికి నమ్మిన బంటు హనుమంతు

**సీఎండీ శ్రీధర్‌కి, డైరెక్టర్ బలరాం నాయక్..?**

**డైరెక్టర్ బలరాం పదవీకాలం పొడిగింపు**



**రామగిరి, డిసెంబర్21, ప్రభాతవార్త:** శ్రీరాముడికి నమ్మిన బంటుగా హనుమంతుడు వ్యవహరించడని చరిత్ర చెబుతుంది. అదే విధంగా సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీఎండీ నడిమెట్ల శ్రీధర్ ఐఎఎస్‌కి నమ్మిన బంటుగా డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) కొనసాగుతూ సంస్థ అభివృద్ధిలో కీలకంగా పని చేస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. అందులో భాగంగా సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్, ప్రాజెక్ట్స్, ప్లానింగ్,గా కొనసాగుతున్నా ఎన్. బలరాం నాయక్ ఆయన చేసే ప్రతి పనిలో సీఎండీ సూచనలతో ఆయన సహకారంతోనే సంస్థలో పనిచేస్తూ నిరంతరంగా సంస్థ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్నారని బదిలీ కార్మికుల నుంచి మొదలుకొని పైస్థాయి అధికారుల్లోంచి చాటుమాటుకు వినిపిస్తోంది. అందుకు నిర్శనమే మొదట ఫైనాన్స్ డైరెక్టర్‌గా సింగరేణిలో ఒక్క పోస్టుతో మొదలు పెట్టిన బలరాం నాయక్ మూడు పోస్టులు (డైరెక్టర్ ఫైనాన్స్, ప్రాజెక్ట్స్, ప్లానింగ్,గా) నిర్వర్తించడమని సింగరేణి సంస్థలో వినికిడి. ఇవన్నీ నిర్వర్తించిన ప్రతి నిత్యం సీఎండీ సూచనలు లేకుండా ఏ పని చేయాడని వినిపిస్తోంది. శ్రీరాముడికి నమ్మిన బంటు హనుమంతుడు వ్యవహారం అన్న విధంగా సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీఎండీ నడిమెట్ల శ్రీధర్ ఐఎఎస్‌కి నమ్మిన బంటులాగా డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్ ఐఆర్ఎస్ కొనసాగుతున్నారని కార్మికుల్లోంచి వినపడుతోంది.

**డైరెక్టర్ బలరాం పదవీకాలం పొడిగింపు.?**

సింగరేణి సంస్థ సీఎండీగా నడిమెట్ల శ్రీధర్ పదవీకాలంను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సీఎస్ సోమేశ్‌కుమార్ ఏడాదికాలం పొడిగించడంకు కసరత్తు మొదలు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.? దీనిని నిన్నటి కథనంలో చూడటం జరిగింది. అయితే సీఎండీ పదవీకాలంతో పాటు ఆటోడ్రైవర్ స్థాయినుంచి అలుపెరుగకుండా కష్టపడి మొదటి దఫాలోపే ఐఆర్ఎస్ సాధించిన నేనావత్ బలరాం నాయక్ ప్రస్తుతం రెండేళ్ల డిప్యూటేషన్‌పై 2018డిసెంబర్ 15నుంచి సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్‌గా కొనసాగుతున్నారు. ఈక్రమంలో ఆయన పదవీకాలంను మరో ఏడాదికాలం పొడిగింపు చేసినట్లు వీశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.? సింగరేణి సిరుల తల్లి సంస్థకు డిప్యూటేషన్‌పై డైరెక్టర్‌గా బాధ్యతలపై వచ్చిన ఆయన ఏకంగా మూడు పోస్టులను నిర్వర్తించి తన సత్తాను చాటుకున్నారు. ఆయన ఇప్పటికీ తన అకింత భావంతో విధులను నిర్వర్తిస్తున్నారు. అదే విధంగా సంస్థ సీఎండీ నడిమెట్ల శ్రీధర్‌కి నమ్మిన బంటుగా, బలరాం చేసే ప్రతి పని సీఎండీ సూచనలతో, సంస్థ అభివృద్ధిలో, అదే విధంగా రాష్ట్రా, కేంద్రా ప్రభుత్వాలకులోబడి పని చేస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన తెలంగాణాకు హరితహారం కార్యక్రమంను సీఎండీ సూచనలతో సింగరేణిలోని అన్నీ ఏరియాల్లో ఒక యజ్ఞంలాగా విజయవంతం చేయడంలో ఆయన పాత్ర కీలకం. అదే విధంగా ప్రస్తుతం ఈ ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించుకున్న లక్ష్యం 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేరుకోవడంలో కొత్త కష్టతరంగా ఉన్నదని తెలుస్తోంది. ఈక్రమంలో సంస్థ లక్ష్యం చేరుకోవాలంటే సీఎండీకి నమ్మిన బంటుగా ప్రస్తుత డైరెక్టర్ నేనావత్ బలరాం ఐఆర్ఎస్ (పి అండ్ పి, ఫైనాన్స్) పెరుగాయిస్తున్నారు. ఈయన సేవలు అతి ముఖ్యమని గమనించిన సంస్థ సీఎండీతో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రస్తుతం ఆయన డిప్యూటేషన్‌ను పొడిగింపు చేసినట్లు వీశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీనిని అధికారికంగా ప్రకటించడమే తరువాయని కార్మికుల్లోంచి, కార్మిక నాయకుల్లోంచి వినపడుతుంది.



# గర్భిణీ మహిళలకు ఆరోగ్య రక్షణకు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్

**ప్రతి గర్భిణికి రెండు సార్లు కిట్‌లు**

**50 పడకల ఆయూష్ ఆసుపత్రి, 27 సబ్ సెంటర్‌లకు భవనాలు**

**67 పంచాయతీలకు నూతన భవన నిర్మాణంకు నిధులు**

**పంచాయతీ రోడ్ల మరమ్మత్తుకు 20 కోట్లు**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు**

**భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

గర్భిణీ మహిళల ఆరోగ్య రక్షణకు తెలంగాణ ప్రభుత్వం కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ అనే నూతన పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలసి 9 జిల్లాల్లో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకంను వర్చువల్ పద్దతిలో లాంచనంగా ప్రారంభించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావుతో పాటు కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్‌ఎలు గండ్ర వెంకటరమణారెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇతర అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేసిఆర్ కిట్ల పథకం ప్రారంభించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 34 కోట్ల వ్యయంతో 6643 మందికి కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేయటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఇటీవల కాలంలో 100 పడకల ఆసుపత్రిలో 23 మంది స్పెషలిస్ట్ వైద్యులను ఏర్పాటు చేశామని, ప్రభుత్వం మరో 50 పడకల ఆసుపత్రి, 27సబ్ సెంటర్‌లకు నూతన భవనాల నిర్మాణంకు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు లేక ప్రవేట్ ఆసుపత్రులలో విపరీతమైన దోపిడి జరిగేదని, అధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు కల్పించామని, అదనంగా 20 మాతాశిశు సంరక్షణ కేంద్రాలను నిర్మించామని, 11 వేల బెడ్‌లను అదనంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. జిల్లాలోని 67 గ్రామ పంచాయతి భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని, రోడ్ల నిర్మాణం, మరమ్మత్తుల కోసం 20 కోట్లు మంజూరు కాగా మరో 10 కోట్లు మంజూరు చేస్తామన్నారు. ఎస్సీ కార్పోరేషన్ కింద రూ4.69 కోట్ల సబ్సిడితో 23 మొబైల్ టిఫిన్ వాహనాలను మంజూరు చేయగా పంపిణీ చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం పాల్గొన్నారు.



## క్రైస్తవుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

### -క్రైస్తవ సోదరులకు ప్రభుత్వ గిఫ్ట్‌ల అందజేత
### -జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త

క్రైస్తవుల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు.బుధవారం కోనరావుపేట మండలంలో రైతు వేదికలో ప్రభుత్వం క్రైస్తవులకు అందజేసే గిఫ్ట్‌ల కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసి, మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే క్రైస్తవులకు ఉచితంగా పండగా కోసం అవసర మయ్యే వస్తువులను అందజేస్తుందన్నారు. అదేవిధంగా కుల,మతలాకు అతీతంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని అన్నారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. గత పాలకుల చేతిలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడ్డారని, ఎన్నడూ చూడని విధంగా రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు.క్రైస్తవ సోదరులు కిస్మస్ వేడుకలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ సంతోషంగా గడపలాని ఆ దేవుడిని ప్రార్థించాలన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన గిఫ్ట్‌లను



క్రైస్తవులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, వేములవాడ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్‌రావు,తహసీల్దార్ నరేందర్, సర్పంచ్‌లు పోకల రేఖ,వంశీరావు, టీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, ధర్మపురి, రాజు, ఆయా గ్రామాల చెర్చి ఫాస్టర్‌లు పాల్గొన్నారు.

## జోరుగా జగన్మోహన్‌రెడ్డి ప్రచారం..

### -ఇంటింటా తిరుగుతూ ఓటు అడుగుతున్న సెస్ డైరెక్టర్ అభ్యర్థి

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సెస్ డైరెక్టర్‌గా పోటి చేస్తున్న నిజామాబాద్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి



ప్రచారంలో జోరు పెంచారు. మల్కాపేటలో ఇంటింటా తిరుగుతూ తనకు కేటాయించిన బీరువా గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సెస్ చైర్మన్‌గా పని చేసిన అనుభవంతో వినియోగదారులకు, ప్రజలకు తన వంతు సేవ చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. తను పదవిలో ఉన్న సమయంలోనే పలు సబ్‌స్టేషన్‌లో గ్రామాల్లో లూజు వైర్ల తొలగింపుతో పాటు వ్యవసాయ రంగానికి కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లను బిగించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టితో గెలిపించాలని జగన్మోహరెడ్డి కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సిఎమ్‌కు కృతజ్ఞతలు తెలిపిన వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావుకు చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, ఆర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ మినుపాల తిరుపతిరావులు కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో చైర్మెన్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వేతనాలు అందజేస్తున్నట్లు ప్రకటించడంతో వారు హర్షం వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘాలను కెటగిరి ప్రాతిపదికన సింగిల్ చైర్మెన్‌లకు ఐదువేల వేతనం ప్రకటించడం హర్షనియమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నారని రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్ దేశ రాజకీయాలలో క్రీయాశీలకంగా నిలిచి మన దేశంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చరిత్ర సృష్టిస్తారని అన్నారు. రైతు పక్షపాతిగా కెసిఆర్ రైతు బీమా, రైతుబంధు, పథకాలను అందిస్తూ రైతుల కన్నీటిని తుడుస్తున్నారని అన్నారు.



## రైతు రుణమాఫి ఇంకెన్నడు

### -బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

తెరాస ప్రభుత్వం ఎన్నికల మనిఫెస్టోలో హామీ ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ ఎన్నడు అమలు చేస్తారో స్పష్టం చేయాలని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు, ఎంపిటిసి ఫోరం చొప్పదండి అద్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిజేపి కిసాన్‌మోర్చా ఆద్వర్యంలో చొప్పదండి తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దెకెక్కి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన కూడా అరకొరగా పాతికవేలు, ముప్పదివేలు, కొందరికి మాత్రమే రుణమాఫీ చేసి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం రైతులను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం లెక్కల ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మంది రైతులు రుణమాఫీకి అర్హులుగా తెల్చారని వీరిలో ఎవరెవరికి రుణమాఫీ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓట్లకు ముందు మెనిఫెస్టోలో పేర్కొన్న రుణమాఫీ నాలుగు సంవత్సరాలు పూర్తి అయిందని గద్దె దిగిపోయే సమయం వచ్చినా కూడా అమలు కాకపోవడం రైతుల పట్ల కెసిఆర్ నిర్లక్ష్య దోరణికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, మండల బిజేపి అద్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు సంపత్, చొప్పదండి పట్టణ కిసాన్ మోర్చా అద్యక్షులు తోట కోటేష్ పటేల్, బొడిగే సురేష్, భూపాలపట్నం ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యాక్షులు కుకట్ల తిరుపతి, పాలకుర్తి శ్రీకాంత్, జొంగొని తిరుపతి, మండల ఒబిసి మోర్చా అద్యక్షులు పెద్ది వీరేశం, దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు కాదసి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## కళల కణాచి జగిత్యాల జిల్లాప్రముఖ సినీ నటులు ఎల్బీ శ్రీరాం...

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కళలకు,కళాకారులకు పుట్టినిల్లు జగిత్యాల జిల్లా అని,కళల కణాచిగా



పేరుగాంచిన జగిత్యాలకు రావడం ఇక్కడ షూటింగ్ చేయడం ఆనందంగా ఉందని ప్రముఖ సినీ సహజ నటుడు ఎల్బీ శ్రీరాం అన్నారు.బుధవారం ధరూర్ హౌసింగ్ బోర్డ్‌లో జరిగిన జానపద పాట చిత్రీకరణకు విచ్చేసిన ఎల్బీ శ్రీరాంను కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు పట్టు శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు.త్వరలో కళాశ్రీ నిర్వహించే కార్యక్రమానికి విచ్చేసి వారు అందించే పురస్కారాన్ని స్వీకరిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,కోటగిరి వంశీ,ప్రముఖ నటులు పుష్ప ఫేం మల్లారెడ్డి ,డైరెక్టర్ రామ్ మొగలోజి,డ్యాన్స్ మాస్టర్ రాజేష్,యూట్యూబ్ స్టార్ రామ్ హాజరైనారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరుపున ప్రచారం..

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవరకొండ తిరుపతి తరుపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంతెన సంతోష్ మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థి తిరుపతి కరెంట్ కోసం చేసిన అభివృద్ధి పనులు గ్రామ గ్రామన కనిపిస్తాయన్నారు. తిరుపతి నిరంతరం రైతు సంక్షేమం కోసం పని చేసాడని, తిరిగి ఆయనకే రైతులు, ప్రజలు పట్టడం కడితే మరింత కరెంట్ కోసం అభివృద్ధి పనులు చేస్తారని అన్నారు. ఈ నెల 24న జరిగే సెస్ ఎన్నికల్లో తిరుపతి బకెట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

IN THE HIGH COURT OF JUDICATURE
FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD
C.M.A.No.255 OF 2022
BETWEEN:
SRI V.PAVAN KUMAR & OTHERS
...PETITIONERS/APPELLANTS
AND
M/S SENTHAN PROPERTIES & OTHERS
...RESPONDENTS/RESPONDENTS
TO
M/S SURABHI REALTORS a partnership firm having its office at Shop No.G-7, Plot No.12 and 16, Shanti Apartments, Bhagyanagar Colony, Kukatpally, Rangareddy District, Pin Code No. 500072 represented by its Managing Partner S.Satish Rao son of S.Papa Rao, aged about 42 years, occupation Business, resident of H.No.4-16/2, Katrapalli Village, Huzurabad Mandal, Karimnagar District, Telangana State, Pin Code No.505001. (Respondent No.10)
Whereas the appellants above named have filed the above appeal in C.M.A. No.255 of 2022 aggrieved by the order dated 09-03-2022 passed in I.A.No.971 of 2018 in O.S.No.211 of 2018 by the learned V Addl. District and Sessions Judge, Medak at Sangareddy and the notices taken out to you in the above matter by ordinary means of service could not be served upon you, the Hon'ble High Court has permitted the appellants by an order dated 28-11-2022 in I.A.No.3 of 2022 in CMA No.255 of 2022 to take out the notices upon you for your appearance in the above appeal on 2-1-2023 by way of publication in this newspaper.
Hence you are hereby directed to appear in person or through pleader on 2-1-2023 at 10.30 A.M. in the above matter in the Hon'ble High Court to show cause against the same, failing which the above matter will be heard and determined in your absence.
BY ORDERS OF THE HON'BLE HIGH COURT
Sd/- MANIK LAL YADAV B.Sc., LL.B., ADVOCATE
Counsel for appellants
5-9-273 TO 291/C/205/A,
Second Floor, Mayur Kushal Complex,
Hyderabad-500 001, T.S.
Cell No.9346439576

## రైతు బిడ్డను గెలిపిస్తేనే కరెంట్ సమ్యల పరిష్కారం..

### -నిమ్మపల్లిలో గడపగడపకు ప్రచారం చేసిన ఆది శ్రీనివాస్
### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగన్మోహన్‌రెడ్డి కోసం ప్రచారం

కోనరావుపేట,ప్రభాతవార్త

సెస్ ఎన్నికల్లో రైతు బిడ్డను గెలిపిస్తేనే కరెంట్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వట్టిమల్ల గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నిజామాబాద్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి పక్షాన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్‌రెడ్డి సెస్ చైర్మన్‌గా చేసిన అనుభవం ఉందనీ, తన హయంలో సెస్ అభివృద్ధి బాట పట్టిందన్నారు. అదేవిధంగా తిరిగి ఈ ఎన్నికల్లో కూడా బీరువా గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తేనే రైతులకు, ప్రజలకు మరింతా మెరుగైన సేవలందించగలడని అన్నారు. మరో సారి నమ్మకంతో జగన్మోహన్‌రెడ్డిని గెలిపిస్తే, రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింతా మెరుగైనా సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నడాని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సెస్ అభ్యర్థి జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా,నాయకులు చేపూరి గంగాధర్, ఎల్లయ్య, భూమేష్,శ్రీనివాస్,వాల్యా తదితరులు ఉన్నారు.



# ఎన్నికల హామీలు నెరవేర్చకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్**

రామడుగు ప్రభాతవార్త:

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం రోజున సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రామడుగు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించి అనంతరం డిప్యూటి తహసీల్దార్ ఖాజా మోహినోద్దిన్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రభుత్వసంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అవినీతి అక్రమాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పట్ల లేదని కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వృద్దాప్య వికలాంగుల వితంతు పెన్షన్లు దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయాలని, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని సృజన్‌కుమార్ కోరారు. ప్రజ సమస్యల పరిష్కారానికై ఎన్నికల హామీల అమలు కోసం ప్రభుత్వం దృష్టి సారించాలని లేని పక్షంలో సిపిఐ ఆద్వర్యంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సృజన్‌కుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉమ్మెంతుల గొడిశాల తిరుపతి గౌడ్, నాయకులు ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, వేముల మల్లేశం, కీర్తి కుమార్, ఎగుర్ల మల్లేశం, రాజయ్య, నూనె రమేష్, తదితరులు పాల్గొన్నారు.






# రవీందర్ సింగ్‌కు అభినందనలు తెలిపిన ప్రజాప్రతినిధులు

కరీంనగర్,ప్రభాతవార్త:

మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్



చైర్మన్‌గా,బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియ జేశారు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు ,మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్ ,మాజీ మైనారిటి చైర్మన్ అక్బర్ ,బిఆర్ఎస్ నాయకులు ఇఫ్తేకర్,రుద్ర రాధ లు పుష్పగుచ్చం అందజేసి,ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణి చేయండి

**-సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్ డిమాండ్**

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పెదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకునేందుకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణి చేయాలని లేదా ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం చొప్పదండి మండల తహసీల్దార్ రజితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచిపోయినప్పటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందించడంలో విఫలం చెందిం దని మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడే అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని ప్రకటించి ఇవ్వకపోవడం నిర్మించి ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కూడా పంపిణి చేయకపోవడం దుర్మార్గమని సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించినప్పటికి మూడు లక్షలతో ఇంటి నిర్మాణం చేసుకోలేని పేదలు ఉన్నారని మూడు లక్షలు కాదు ఐదు లక్షలు ఇవ్వాలనిఇ మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో లంక అజయ్, రంగు రమేష్, లంక సిద్దార్థ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# బిసి విద్యార్థి యువజనుల పోరు యాత్రను జయప్రదం చేయండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

బిసి విద్యార్థి యువజనుల పోరు యాత్రను జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వైద బుగ్గ రామస్వామి పిలుపునిచ్చారు. ఈ నెల 22న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఈ పాదయాత్ర చేపట్టడం జరుగు తుందని, అధిక సంఖ్యలో బిసి విద్యా ర్థులు పాల్గొని జయ ప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# గుడుంబా తయారీ, విక్రయదారులపై ఉక్కుపాదం మోపిన ఎక్సైజ్ సిబ్బంది

**- ఏడాదిలో 120మందిపై కేసులు, 600లీటర్ల గుడుంబా స్వాధీనం**

**- అధికారుల సమన్వయంతో సక్సెస్ అవుతున్న వైనం**

మంథని - ప్రభాతవార్త

గుడుంబా తయారీ చేసే వారిపైన దానిని విక్రయించే వారిపైన మంథని ఎక్సైజ్అధికారులు 2022వ సంవత్సరం సిబ్బంది అధికారుల మద్య సమన్వయంతో గుడుంబా తయారీదారులపై,గంజాయి విక్రయించే వారిపైన ఉక్కుపాదం మోపటంలో ఎక్సైజ్అధికారులు సక్సెస్ అయ్యారు. మంథని ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోని ప్రాంతాల్లో నిత్యం తనిఖీలు చేయటంతో పాటు నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటూ అక్రమాలకు పాల్పడేవారిపైన ఉక్కుపాదం మోపారు. గుడుంబా తయారీదారులు, విక్రయదారులను గుర్తించి వారికి సంబంధించిన స్థావరాలపైన ఇండ్లపైన ఎక్సైజ్ సిబ్బంది దాడులు జరిపి 2022వ సంవత్సరంలో 120మందిపైన చట్టపరంగా కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఎక్సైజ్‌సిబ్బంది దాడుల్లో 600లీటర్ల నాటుసారాయి, 300లీటర్ల నల్లబెల ం, 100 కేజీల పటిక, 3600లీటర్ల బెల్లంపాకం స్వాధీనం చేసుకుని మొత్తం 135మందిని తాహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశారు. అదేవిదంగా బైండోవర్ నిభందనలను ఉల్లంఘించిన 7గురు వ్యక్తులను ఆయా తాహసీల్దార్ల ఎదుట హాజరుపర్చగా వీరిలో 5గురు రూ.5లక్షల జరిమాన కట్టుకోగా ఇద్దరు 6నెలలను జైలు శిక్ష అనుభవించారు. అదేవిధంగా మంథని ఎక్సైజ్ పరిధిలో ద్విచక్రవాహానాలపైన నాటుసారా సరఫరా చేస్తున్న 10 ద్విచ క్రవాహనాలను స్వాధీనం చేసుకొని వాటిలో కొన్ని వాహనాలను వేలం వేశారు. గడిచిన సంవత్సర కాలంలో మంథని ఎక్సైజ్ సిబ్బంది తమ పరిధిలోని గ్రామాల్లో ముఖ్యంగా గుడుంబా తయారుచేసే ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టిసారించి అక్కడ గుడుంబా తయారుచేయకుండా చర్యలు తీసుకున్నారు.. అదేవిధంగా ఈ సంవత్సరం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గుడుంబా తయారు చేసేవారు ఎక్కువ ఉంటారనే సమాచారంతో మేడారం జాతరకు వెళ్లే ప్రధాన రహాదారి వెంట ఉన్న గ్రామాలపైన ప్రత్యేక నిఘాను పెట్టి గుడుంబా తయారుచేయకుండా ఎక్సైజ్ సిఐ గురువయ్య ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

**గుడుంబా తయారీ దారులపైన అవసరమైతే పీడీయాక్టు అమలుచేస్తాం**

**- ఎక్సైజ్ సిఐ జి. గురువయ్య**

ప్రభుత్వం నిషేదించిన నాటుసారా, గుడుంబా తయారీదారులు, విక్రయదారులపై వారి నేర ప్రవృత్తిని బట్టి అవసరమైతే వారిపైన పీడీ యాక్టును అమలు చేయటానికి కూడా తాము వెనుకాడేది లేదని మంథని ఎక్సైజ్ సిఐ జి.గురువయ్య తెలిపారు. గత సంవత్సరం కాలం నుండి తమ సిబ్బంది గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపైన తయారీదారులపైన ప్రత్యేక నిఘాను పెట్టి వారిని నియంత్రించటం జరిగిందన్నారు. మంథని ఎక్సైజ్ శాఖ పరిధిలో 2022 సంవత్సరానికి గాను 177 కేసుల్లో 106 నేర స్తులను పట్టుకోవటం జరిగిందన్నారు. అదేవిధంగా గుడుంబాను, గంజాయిని ఆరికట్టడంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించుకున్నామని తమ సిబ్బంది సహకారంతో గుడుంబా తయారు చేసే గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యపర్చటం జరిగిందన్నారు. గతంలో మంథని ప్రాంతంలో గుడుంబా తయారీ ఎక్కువగా ఉండేదని ప్రస్తుతం గుడుంబా తయారీలో ప్రజలు





ఉత్సాహం చూపటం లేదన్నారు. గుడుంబా పైన ఆధారపడ్డ వారికి జీవనోపాధికోసం ప్రత్యామ్నాయ మార్గాలను చూపెడుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత చెడుమార్గంలోకి వెళ్లకుండా వారికి ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్‌లు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను పాడుచేసే గుడుంబా, నాటుసారా తయారీని పూర్తిగా మానివేయాలని ఆయన కోరారు. గుడుంబా తయారీ చేసేవారు విక్రయించే వారు ఒకసారి దొరికి భైండవర్ అయినవారు తిరిగి పట్టుబడితే వారికి జరిమాన లేదా జైలుశిక్ష తప్పదన్నారు. వచ్చే నూతన సంవవత్సరం నుండి మంథని ఎక్సైజ్ శాఖ పరిధిలోని ప్రజలు గుడుంబా రహిత ప్రాంతంగా తీరి చ్దిద్దటానికి అందరు సహకరించాలని ఆయన కోరారు.

జగిత్యాల వార్త

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జగిత్యాల,ప్రభాతవార్త :



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ భవన్ జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తక్కల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు చౌడారపు రాంప్రసాద్‌ను జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ మురళి మనోహర చారి, తెలంగాణ గణిత ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షులు వడ్లకొండ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజగోపాల్‌లు హాజరయ్యారు. సన్మాన గ్రహీత రాంప్రసాద్‌ను జిల్లా లోని వివిధ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు అమరాథ్‌రెడ్డి, ఆనందరావు, తుంగూరి సురేష్, శ్రీనివాస్‌గౌడ్, శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, రామచంద్రం, బోగ రమేష్, జితేంధర్‌రెడ్డి, శ్రీదీప్, రామచంద్రం, బోనగిరి దేవయ్య, వొడ్నాల రాజశేఖర్‌లు అభినందించారు.

## అలరించిన గౌతమ ఆశ్రమ పాఠశాల

### ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని గౌతమ ఆశ్రమ పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 100 పై చిలుకు గణిత అంశాలపై ప్రదర్శనలను ఆహుతులు ఆసాంతం పరిశీలించి విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారిని గాయత్రి, డిసిఈబి సెక్రెటరీ మురళి మనోహరచారి, పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులకు ప్రదర్శనలకు ఆలోచనలను రేకెత్తించడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని, నిర్వహించిన విద్యార్థులను, యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ అన్నపూర్ణ కైలాసం, డైరెక్టర్ కైలాసం, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బద్రి శ్రీనివాస్, శిరీష, దుర్గా ప్రసన్న, కళ్యాణి, శ్రీనివాస్ పలువురు పేరెంట్స్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## గొల్లపల్లిలో రైతులకు నాటుకోళ్ల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 20 మంది రైతులకు బుధవారం నాటు కోళ్లను శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుకోళ్లను పెంచుకొని ఆర్థికంగా రైతులు అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె డాక్టర్లు కిరణ్, అర్చన, పశు పోషణ నిపుణురాలు నవ్య, ఎంపిడిఓ విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ శీలారపు అనిత మల్లయ్య, ఎవో బండి ప్రమోద్ కుమార్, ఎఇఓలు శ్రీనివాస్, సురేష్‌తోపాటు పలువురున్నారు.

# సిఎం కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్దే ప్రథమ లక్ష్యం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో 10 లక్షల నిధులతో సద్గురు శ్రీసంత్ సేవలాల్ మహారాజ్ బంజారా భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో 10 లక్షలు నిధులు కేటాయించడం జరిగింది. మరొక 10 లక్షలు కేటాయిస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఏర్పాటు చేయడం ఆనందంగా వుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకుంటున్నామని, 2 కోట్లతో నూతన గ్రంథాలయం నిర్మాణం చేపట్టామని, రాయికల్ పట్టణంలో 30 లక్షలతో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేసుకుంటున్నామని, 8 లక్షల గిరిజనుల కుటుంబాలకు రైతుబంధు వస్తుందని అన్నారు. తాండాలను గ్రామ పంచాయ తీలుగా మార్చి నిధులు కేటా యించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది అని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు శ్యామ్ నాయక్, డా.దశరథ్, జవహార్ నాయక్, సంధ్యారాణి, సురేంధర్ నాయక్, అశ్విని జాదవ్, జిల్లా అధ్యక్షులు, ఎస్టీ సెల్ భిక్ష, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ప్రవాసి నాయకులకు అరుదైన గౌరవం

### ఆగ్రాలో అంతర్జాతీయ వలసల సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అంతర్జాతీయ వలసలపై చురుకుగా పనిచేస్తున్న భారత్, నేపాల్ దేశాలలోని బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) అనుబంధ సంఘాల ప్రతి నిధులతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో రెండు రోజుల సమావేశం జరుగనున్నది. ఈనెల 22,23 తేదిలలో జరిగే ఈ సమావేశానికి తెలంగాణ నుండి ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి, జగిత్యాల జిల్లా దమ్మన్నపేట మాజీ సర్పంచ్ మిల్కూరి చంద్రయ్యలు హాజరవుతున్నారు. వలస కార్మికుల హక్కులను నిల బెట్టుకోవడం, రక్షించుకోవడం కోసం ప్రభుత్వ జోక్యాలు-కార్మిక సంఘాల ప్రమేయం అనే అంశంపై చర్చ జరుగుతుంది. గల్ఫ్ వలసలు, సమస్యలు, పరిష్కారాలు-ప్రభుత్వాల భాధ్యత, ఈ క్రమంలో కార్మిక సంఘాలు ఏ విధంగా సహాయపడవచ్చు అనే కోణంలో భారత్, నేపాల్ ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకుంటారు.

## క్రీడాకారులకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో మరింత ప్రోత్సాహం

### - జడ్పీచైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో క్రీడా కారులను ప్రోత్స హించ టంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందు ండి వారిని ప్రోత్స హిస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధ ˇవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు శాఖ సిఐ ఆధ్వ ర్యంలో నూతనంగా నిర్మించిన లాంగ్‌టెన్నిస్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల కోసం మంథని పోలీసులు ప్రత్యేక చొరవచూపి సిఐ సతీష్ నేతృత్వంలో లాంగ్‌టెన్నిస్ కోర్టును ఏరా ్పటు చేయగా దానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ లైటింగ్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఈ ఆటను మంథని ప్రాంత క్రీడాకారులకు పరిచయం చేసిన బోయినిపేట యువతను ఆయన అభినందించారు. ప్రస్తుతం మట్టితో ఉన్న ఈ లాంగ్‌టెన్నిస్ కోర్టును సింతటిక్ కోర్టుగా మార్చటానికి తాను కృషిచేస్తానన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా నిధులను ముందుగా ఇక్కడికే కేటాయిస్తానని ఆయన అన్నారు. మంథని ప్రాంతంలో క్రీడాకారులకు కొదువలేదని వారికి అన్నివిధాలుగా సౌకర్య వంతగా ఉండేవిధంగా ఏర్పాట్లు చేస్తా మన్నారు. ఇలాంటి క్రీడలతో యువత ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు క్రీడల పట్ల మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, మంథనని సిఐ సతీష్, ఎసై ్సలు వెంకటేశ్వర్, రాణివర్మ, క్రీడాకారుడు కృష్ణారెడ్డి, నాయకులు తగరం శంకర్‌లాల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులకు టీషర్టులను పంపిణీ చేశారు.

## పెద్దమ్మగుడి వద్ద పిచ్చిమొక్కల తొలగింపు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు పరిధిలో ఉన్న కూచ్‌రాజ్‌పల్లి గ్రామంలోని పెద్దగుడి వద్ద బుధవారం కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ ఆధర్యంలో పిచ్చిమొక ్కలను, తుమ్మచెట్ల తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వచ్చేనెలల పెద్దమ్మ దేవాలయం వద్ద బోనాల కార్యక్రమం ఉన్న నేపత్యంలో మున్సిపల్ చైర్‌పర ్సన్ పుట్ట శైలజ ఆదేశాల మేరకు మున్సిపల్ ట్రాక్టర్ ద్వార ఈప్రాంతమంతా శుభ్రం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు అంబటి నర్సింగ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్‌విండో సొసైటీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### - దేశంలో తొలిసారిగా పిఏసిఎస్‌లో హెచ్‌ఆర్ పాలసీ అమలు

### - సొసైటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో దేశంలోనే తొలిసారిగా నూతంగా మానవ వనరుల వ ఇధానాన్ని అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కు తుందని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం సింగిల్‌విండో కార్యాలయం వద్ద సొసైటీ పాలకవర్గం సభ్యులు, ఉద్యోగులతో కలసి ఆయన ముఖ్యమంత్రి చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సహకార సంఘం ఉద్యోగులకు చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రంలో నెరవేరిందన్నారు. సహకార సంఘం ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో కూడిన వేతనాలు సంఘం చైర్మన్లకు గౌరవవేతనం రూ.15వేలు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంత రైతాంగానికి సేవలు అందిస్తూ సహకార సంఘాలు బలమైన వ్యవస్థ కలిగి ఉందన్నారు. ప్రస్తుతం సంఘం ద్వారనే రైతులకు ఎమ్మార్పిధరలకే ఎరువులు, విత్తనాలు అందించ టంతో పాటు వారికి వ్యవసాయ రుణాలు అందిం చటం జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రితో పాటు సహకార మంత్రికి జిల్లా మంత్రు లకు, టెస్కాబ్ చేర్మన్‌కు, జడ్పీ చైర్మన్‌కు ఆయన కృతజ ్ఞతలు తెలిపారు. ఈ కార్యమ్రంలో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, నాయకులు గొబ్బూరి వంశీ, మంథని విజయ కుమార్, సిఇవో మామిడాల అశోక్‌కుమార్, సిబ్బంది నారమల్ల చిన్నయ్య, దుబ్బాక సదానందం, నారమల్ల విద్యాసాగర్, బెజ్జంకి సదానంద్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేన నరేశ్, గుడెల్లి మధుమోహన్, మోత్కూరి సాగర్ తో పాటు డైరక్టర్లు పాల్గొన్నారు.




## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈ నెల 23న ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు డిసెంబర్ 23న ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మధుసూదనా చారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద తయారీ, సేవా రంగ పరిశ్రమల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపైన అవగాహన కల్పించనున్నామని, 18 సంవత్సరాలు నిండిన ఉత్సాహవంతులైన యువకులు, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ఆసక్తి గల వారు, స్వచ్ఛంద సంస్థలు, స్వశక్తి మహిళా సంఘాలు, సొసైటీ రిజిస్ట్రేషన్ కింద రిజిస్టర్ అయిన సంస్థ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి కల్పన పథకాల కింద ఇది వరకు లబ్ది పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి వీలులేదని పేర్కొన్నారు. ఈ నెల23న మంథని ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ దత్తు ప్రసాద్‌కు సిపిఐ నాయకులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హులైన



వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని, సొంత ఇంటి స్థలం ఉండి నిర్మాణం కోసం 6లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేయాలని, అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు 3వేల రూపాయలు, వికలాంగులకు 6వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని, అర్హులైన వారికి పోడు భూము సర్వే నిర్వహించి పోడు పట్టాలు ఇవ్వాలని, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కోతులు, కుక్కల బెడదను నివారించాలని తదితర సమస్యలపై ఈ వినతి పత్రం ద్వారా కోరారు. వినతి అందజేసిన వారిలో నాయకులు రామస్వామి, బీమ్ రాజ్, ఎల్.ప్రకాష్, కందుకూరి రాజరత్నయ్య, కొంకటి రాజయ్య, గోపాల్, ఎన్.శ్రీనివాస్ తదితరులున్నారు.

## అమృత కళశాల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సత్యసాయి సేవా సంస్థ యైటింక్లయిన్‌కాలనీ ఆధ్వర్యంలో అమృత కళశాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నిరుపేద నారాయణులకు సత్యసాయి బాబా చెప్పిన విధంగా నెలకు సరిపడా బియ్యం, పప్పులతో సహా 14 వస్తువులతో కూడిన ఈ అమృత కళశాలను అందించారు. కార్యక్రమంలో సాయి సేవా దళ్ కన్వీనర్ సుబ్బారావు, మహేందర్ రెడ్డి, రమేష్, కిష్టయ్య, మల్లయ్య, రాజు, లింగమూర్తి, ఉదయ్, బుగ్గాజి తదితరులున్నారు.



## శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి,ప్రభాతవార్త :

ఇటీవల నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో స్థానిక గాయత్రి విద్యానికేతన్ కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కొమురవెల్లి కార్తీక్(5వ తరగతి),జిల్లా స్థాయిలో 10వ తరగతికి చెందిన కూన రుత్విక్,బండి మణి తేజ,మారం శ్రావ్య(8వ తరగతి), జంగపెల్లి సాత్విక (6వ తరగతి) లు అద్భుత ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించారు. వీరికి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ వి రమణారావు,జబర్దస్త్ నటులు అప్పారావు మరియు రాజమౌళి చేతుల మీదుగా అవార్డులు,ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలింపియాడ్ పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పరీక్షించుకోవడానికి తోడ్పడుతాయి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ,విద్యార్థులు చదువులో పోటీతత్వం పెంచుకోవాలనే ఆలోచనతో తరచుగా ఇలాంటి ఒలింపియాడ్‌లు ,టాలెంట్ టెస్ట్‌లు రాసేలాగ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి ఈ పోటీ ప్రపంచంలో ఎలా నెగ్గుకురావాలని అనే విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆనంతరం రాష్ట్ర, జిల్లాస్థాయి అవార్డులు సాధించిన విద్యార్థులను,కృషి చేసిన గణిత,సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్టమస్ పండు వేడుకలు

### క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి,ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఎంబి గార్డెన్ లో క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ బట్టలు పంపిణీతో పాటు అధికారికంగా పండుగను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరసోదరీమణులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని యేసు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి,ఎంపీపీలు రమాదేవి-రాంగోపాల్ రెడ్డి,కునారపు రేణుకాదేవి,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నజ్మీన్ సుల్తానా-మోబిన్,కౌన్సిలర్ హబీబా బేగం-ఖదీర్ ఖాన్,రేవెల్లి స్వామి,కార్తిక్,పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్,పాస్టర్‌లు,అప్సన్‌లు జిల్లా మైనారిటీ అధికారి,తహసీల్దార్ శ్రీనివాసు ప్రభుత్వ అధికారులు,క్రైస్తవ సోదర-సోదరీమణులు,బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ, డబుల్ బెడ్ రూంలు వట్టి మాటేనా ?

### కాలం వెళ్ళదీస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ధర్నా నిరసన

చిగురుమామిడి, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున చిగురుమామిడి మండల రెవెన్యు కార్యాలయం ముందు శాంతియుత ధర్నా, నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాసమస్యలను అవహాస్యం చేస్తుందని, పరిష్కరించడంలో కూడా పూర్తిగా విఫలం అయిందని, లక్ష రుణమాఫీ, దళిత బంధు, కొత్త రేషన్ కార్డులు మంజూరు, ఆసరా ఫించన్లు, విద్యా, వైద్యం, ఉపాధి కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, భవిష్యత్ ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని సీపీఐ పార్టీ నాయకులు అందె స్వామి, చాడ శ్రీధర్‌రెడ్డి, గూడెం లక్ష్మీలు అన్నారు. ధర్నా తర్వాత తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్‌కు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి పంపాలంటూ సీపీఐ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీల సంపత్, ముద్రకోల రాజయ్య, అనుమోజు జనార్దన్, బోయిని పటేల్, కంతాల శ్రీనివాస్‌రెడ్డి, రాకం అంజవ్వ, అందె చిన్నస్వామి, తాళ్ళపెల్లి చంద్రయ్య, మాహంకాళి పోచయ్య, బుర్ర రాజయ్య, గండె కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

వెల్గటూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావుపేట,తాళ్ళకొత్తపేట,రాజక్కపల్లి,కొత్తపేట గ్రామాల్లోని గ్రామ సర్పంచ్‌లు,బిఆర్‌ఎస్ శ్రేణులు సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెరాస ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.గ్రామ పంచాయతీల్లో సమర్ధవంతమైన పరిపాలన నిర్వహణకు సౌకర్యంగా నూతన భవనాలు మంజూరు చేయడం హర్షణీయం అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మెరుగు కొమురయ్య,ద్యావనపల్లి లక్ష్మి-ఎల్లయ్య,బోడకుంటి రమేష్,ఎంపిటిసి సప్ప జ్యోతి రాజు,బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోగే రాజయ్య,ప్రధాన కార్యదర్శి అలుగునూరి సతీష్,మండల బిసి సెల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ ,యూత్ అధ్యక్షుడు నైనాల అజయ్,దమ్మ నల్లగొండ,మొకెనపల్లి శంకర్,ద్యావనపల్లి రమేష్,మంచెర్ల రాజేందర్,అన్నంనేని వెంకటేశ్వర రావు,పులి ఎల్లయ్య,గౌరు తిరుపతి,బోగే శ్రీనివాస్,తాళ్లపల్లి లక్ష్మణ్,బోగే ప్రేమసాగర్,ధర్మాజి సతీష్,కోలా మల్లయ్య,ద్యావనపల్లి సుదాకర్,రంగు భూమయ్య,ఎల్కాటూరి సతీష్,కోలా చరణ్‌గౌడ్,ధర్మాజి రాజేశం,గుండా లచ్చయ్య,గాజుల శ్రీనివాస్‌గౌడ్,తిరుపతి, శ్రీనివాస్,రమేష్, వెంకయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్ బిజేపి కుట్రలు

## దళితబంధులో రాజకీయజోక్యం లేకుండా పారదర్శకంగా అమలుచేయాలి

### కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిస్కై లాబ్ బాబు

**పెద్దపల్లి,ప్రభాతవార్త :** అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనస్మృతి పునాధులపై నూతన రాజ్యాంగం ప్రవేశపెట్టజూస్తున్న ఆర్ ఎస్ఎస్ బిజేపి విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కై లాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి సిఐటియు కార్యాలయంలో కేవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిస్కై లాబ్ బాబు మాట్లాడుతూ దేశంలో బిజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. దళితులపై దాడులు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయడం లేదని,దాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రారాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తున్నదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు దళితపేటలలో సభలు సమావేశాలు నిర్వహించాలన్నారు. దళిత యువకులను చైతన్యవంత ంచేయాల ని కోరారు. ప్రభుత్వం రంగసంస్థలను కాపాడుకోవాలన్నారు. బిజేపి రిజర్వేషన్లను అమలుచేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బిజేపి అనుసరిస్తున్న మనువాద విధానాలను వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో దళిత బంధు హైకోర్డు తీర్పు మేరకు రాజకీయ జోక్యం లేకుండా కలెక్టర్ల ద్వారా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ కుమార్ మాట్లాడుతూ జనవరి 19,20 తేదీలలో రాష్ట్ర స్థాయి సామాజిక చైతన్య తరగతులు పెద్దపల్లి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 25న మనుస్మృతి దహన కార్యక్రమాలు నిర్వహించాలని జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్,జిల్లా నాయకులు కుమ్మరి నవీన్,రామలక్ష్మి, సూరజ్ ,శివాజీ,రీనా,లక్ష్మి,గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

**పెద్దపల్లి,ప్రభాతవార్త :** ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి శిబిరం లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ బెల్లంపల్లి విజన్కేర్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్ ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యచరణ ఆధ్వర్యంలో విద్యార్థులందరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థులను తొలి దశలోనే పలు జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ యొక్క శిబిరం ఉపయోగపడుతుందని ఉద్దేశంతో బుధవారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చదువుతోపాటు విద్యార్థుల ఆరోగ్యం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకునే క్రమంలో విద్యార్థులకు కంటి లోపాలను నిర్మూలించాలన్న ఉద్దేశం కొద్ది కార్యక్రమం చేపట్టామని,ఏ విద్యార్థి కైతే లోపాలు ఉన్నాయో వారికి పలు సూచనలు కళ్ళ అద్దాలు అందించడం జరుగుతందని,రానున్న కాలంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి వారికి దోహదపడే విధంగా కార్యక్రమాలు కార్యచరణ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ అశోక్కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్,ఏవో సురేష్,రాజిరెడ్డి విభాగాధిపతులు డాక్టర్ ఆరిఫ్ వెంకటస్వామి ,స్వాతి ప్రభాకర్,నేత్ర వైద్య సహాయకులు చందు,కళాశాల అధ్యాప కులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## పెండింగ్ పనులన్నీ త్వరలోనే పూర్తిచేస్తాం

### -మున్సిపల్ చైర్పర్సన్ దాసరిమమతారెడ్డి

**పెద్దపల్లి,ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షన్ 2022,2023 లో భాగంగా 35 వ వార్డులో సంపూర్ణ ప్లాస్టిక్ నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ దాసరి మమతరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై 35 వ వార్డులోని పలు కాలనీలో గౌరవ కౌన్సిలర్ దేవనంది రమాదేవి కలిసి ఓపెన్ స్థలంలో,రోడ్లపై ఉన్నటువంటి చెత్తను,ప్లాస్టిక్ కవర్లను స్వయంగా ఏరివేయడాము జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ యొక్క సమస్యలను చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. చైర్పర్సన్ మమతరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2022,2023 లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,వార్డు ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను పక్కనున్నటువంటి ఓపెన్ స్థలాల్లో వేయరాదని మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అలాగే అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే దాసరి మనోహర్రెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో సీసీ రోడ్లు మురికి కాలువలు త్వరగా పూర్తిచేయడం జరిగిందని ఇప్పటివరకు 80శాతం పనులు పూర్తికావచ్చాయని అన్ని వార్డుల్లో ఇంకా పెండింగ్ ఉన్న పనులు పూర్తిచేస్తామని వార్డు ప్రజలు తమకు సహకరించి ఇండ్లలో చెత్తను రోడ్లపై గాని మురికి కాలువలో గాని వేయరాదని దీనిపై యువత,ప్రజలు వార్డ్ కమిటీ నాయకులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ దేవనంది రమాదేవి మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్రెడ్డి,మేనేజర్ శివప్రసాద్ సిబ్బందికి మెప్మా ఆర్పీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్రెడ్డ మాట్లాడుతూ చైర్పర్సన్ ఆదేశాల మేరకు కౌన్సిలర్ దేవనంది రమాదేవి ఆధ్వర్యంలో 35వ వార్డులో ఓపెన్ ప్లాట్లలో మురికాలువలో ప్లాస్టిక్ కవర్లు చెత్తను తొలగించడం జరిగిందని పట్టణ ప్రజలు ఎవరు కూడా రోడ్లపై గాని మురికి కాలువలో గాని చెత్తను వేయకుండా తడి,చెత్త,పొడి చెత్త,వేర్ చేసి మున్సిపల్ సిబ్బందికి అందించినట్లయితే చెత్తను ప్రాసెసింగ్ చేయడం తడి చెత్తను వర్మీ కంపోస్టుగా తయారు చేయడం జరుగుతందుని మెప్మా ఆర్పీలు,మున్సిపల్ సిబ్బంది ద్వారా ఇంటింటికి అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందని మన ఇంటి చుట్టూ పరిసరాలు బాగున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఒకవేళ ఓపెన్ స్థలాల్లో రోడ్లపై మురికి కాలువలో చెత్తను వేసినట్లయితే వారి యొక్క ఫోటో కొట్టి పంపినట్లయితే పంపిన వారికి 500 రూపాయలు జరిమానా అలాగే వేసిన వారితో అట్టి చెత్తను తొలగించడం జరుగుతందని అన్నారు. కావున మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్రెడ్డి,మేనేజర్ శివప్రసాద్,స్వచ్ఛ సర్వేక్షన్ ఇంచార్జ్/జూనియర్ అసిస్టెంట్ ఆరేపల్లి సురేందర్,వర్క్ ఇన్స్పెక్టర్లు మీర్ అహ్మద్,బండి అనిల్కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు, రామ్మోహన్రెడ్డి,జవాన్లు కరుణాకర్,జయరాజ్,చిన్న ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది వార్డు యూత్ నాయకులు దేవరాజ్,నవీన్,వెన్నం రవీందర్, శ్రీధర్,శ్రవణ్, సాయి,శ్రీకాంత్,అమీర్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## క్రిస్మస్కు బట్టల పంపిణి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని చెర్చిలో క్రిస్మస్ సందర్భంగా బుధవారం బట్టలను



టిఎస్పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ అందజేశారు.ఈ సందర్భంగా టిఎస్పిటిడిసి చైర్మన్ మాట్లాడుతూ అన్ని పండుగలను ఘనంగా జరుపుకునే విధంగా బతుకమ్మ, రంజాన్,క్రిస్మస్ పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం బట్టల పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టి అధికారి సర్వర్ పాషా,జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, నాయకులు బొల్లి రాంమోహన్,సిరిసిల్ల ఎమ్మార్వో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల జిల్లాలోని సెస్ సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ బలపరిచిన



అభ్యర్థులను గెలిపించాలని అన్ని కుల సంఘల జిల్లా అధ్యక్షులు కోరారు.బుధవారం క్యాంప్ కార్యాలయంలో అన్ని కుల సంఘల జిల్లా అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అత్యధిక మెజరిటితో అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

## సీసీ రోడ్ల భూమి పూజ చేసిన సర్పంచ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు అధిక నిధులు కేటాయిస్తుందని జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారబోయిన నర్సింగ్ యాదవ్ అన్నారు. బుధవారం ఆరు లక్షల సీడీపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్యఅతిథులుగా హాజరైన జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,ఎంపీపీ కూసుమట్ల రమాదేవిలు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించేందుకు గ్రామపంచాయతీ నిధులు కేటాయించి రోడ్లను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోగురం రమేష్,వార్డు సభ్యులు పోలవేణి సతీష్,సంపత్,భరత్,నాయకులు కొమ్ము పోషాలు ఎలుక లచ్చయ్య,ప్రదీప్లు పాల్గొన్నారు.



# కూలీ డబ్బులకై ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి...

కాని వారికి ఇవ్వవలసిన వాహనదారులకు 8 లక్షల రూపాయలు, మహిళ కూలీలకు 4 లక్షల రూపాయలు వరకు ఇచ్చేది ఉన్నది. కాగా రెండు సంత్సరాల 5 నెలలు గడిచినప్పటికి వారికి డబ్బులు అందజేయక పోవడం గమనార్హం. జగిత్యాల పురపాలక సంఘం పరిధిలో 48 వార్డులు ఉండగా రెండవ పట్టణ ప్రగతిలో భాగంగా 2020 జూలై 3 నుండి 2020 జూలై 31 వరకు హరితహరము పనులు చేయించుకున్నారు. అలాగే ఈ హరితహరం పనులకై కొత్త బస్టాండ్‌లో గల లేబర్ అడ్డనుండి మహిళ కూలీలను రోజు వారి కూలీలుగా, అలాగే ట్రాక్టర్లు, జేసిబిలు, బ్లేడ్ ట్రాక్టర్లు ద్వారా మొక్కలు తరలింపు, రోడ్లు పై నున్న మట్టిని తొలగించడం, రోడ్డుకు ఇరువైపుల చెత్తను తొలగించడం తదితర పనులు చేశారు. మహిళ కూలీలు నర్సీల నుండి ట్రాక్టర్‌లో మొక్కలు పట్టణానికి తరలించడం, పట్టణం నుండి వార్డులకు తరలించడం ఇలా 28 రోజులు మహిళ కూలీలతో, వాహనాతో పనులు పనులు చేయించుకున్నారు. అప్పటి మున్సిపల్ అధికారులైన కమీషనర్, డిఇ, ఎఇ, సానిటరి ఇన్స్‌పెక్టర్, మున్సిపల్ కార్యవర్గం పర్యవేక్షణలో పనులు నిర్వహించారు. కాగా ఈ పనుల నిమిత్తం ఇవ్వవలసిన డబ్బులు ఎన్ని మార్లు కార్యాలయం చుట్టు తిరిగిన కార్మికులకు చెల్లించలేదు. ఇట్టి విషయమై ఓడ్డెర కులస్తులు 2022 జనవరి 11న జగిత్యాల జిల్లా కలెక్టర్ జి రవికి ధరఖాస్తు చేయగా పరిశీలించిన కలెక్టర్ రవి కలెక్టర్ కార్యాలయం నుండి 2022 ఫిబ్రవరి 4 న జగిత్యాల మున్సిపల్ కమీషనర్‌కు లేక ద్వారా ఇట్టి విషయమై సమగ్ర విచారణ చేసి త్వరితముగా కలెక్టర్ కార్యాలయానికి నివేదిక అందజేయాలని ఆదేశించినారు. కాని అప్పటి నుండి ఇప్పటి వరకు కూలీలకు, ట్రాక్టర్, జేసిబి, బ్లెడ్ ట్రాక్టర్‌లకు అందజేయాల్సిన డబ్బులు విషయమై ఎవరు పట్టించుకోనే పాపాన పోలేదు. కాని మున్సిపల్ కార్యాలయం చుట్టు భాదిదులు మాత్రం తిరుగుతున్నారు. అ రెండవ విడత చేపట్టిన పట్టణ ప్రగతిలో డిజిల్ తో పాటు ఇతరులకుబ్బులు అందజేసినారు కాని కూలీలకు, వాహనాలకు డబ్బులు ఇప్పటికి ఇవ్వక పోవడం హాస్యాస్పదం. ఇతర పండుగలు బతుకమ్మ, వినాయక నిమజ్జనం, రంజన్, క్రిస్మస్ తదితర పండుగలకు పట్టణంలో పనులు చేపడితే కౌన్సిల్ తీర్మాణం అయిన పిదప వెంటనే డబ్బులు సంబంధిత వ్యక్తులకు అందజేస్తున్నారని, అలాగే కాంట్రాక్టర్లకు వెంటనే డబ్బులు అందజేస్తున్నారని మాకు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదని పనులు చేసిన మహిళ కూలీలు, వాహనదారులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం ట్రాక్టర్, జేసిబి, బ్లెడ్ ట్రాక్టర్ వాహన దారులు జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మా వాహనాలతో పనులు చేయించుకోని 2 సంవత్సరాల 5 నెలలు కావస్తున్న ఇప్పటికి మాకు రావాల్సిన డబ్బులు రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాహనాలకు ఇఎంఐలు కట్టాల్సి ఉంటుందని, అప్పులు తెచ్చి వాహనాలు కొనుగోలు చేశామని వారికి డబ్బులు ఇవ్వాలని, దినసరి కూలీలు చేసుకోనే వాల్లం డబ్బులు ఇవ్వక పోవడంతో ఇల్లు గడువని పరిస్థితి నెలకొంది



అన్నారు. ఇప్పటికైె మాకు ఇవ్వవలసిన డబ్బులు త్వరగా అందజేయాలని మహిళ కూలీలు, ట్రాక్టర్, జేసిబి, బ్లేడ్ ట్రాక్టర్ వాహన దారులు కోరుతున్నారు.

**డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాం..ఓర్సు యాదగిరి**

**ఓడ్డెర సంఘం యూత్ అధ్యక్షులు జగిత్యాల**



మేము జెసిబి, బ్లేడ్ ట్రాక్టర్స్, ట్రాక్టర్స్ తోని జగిత్యాల పట్టణంలోని 48 వార్డులలో హరితహరం, పట్టణ ప్రగతి పనులు చేసినాము, మాకు అప్పటి మున్సిపల్ కమీషనర్, డిఈ మవాహనాలకు డిజిల్ పోయించి వనులు చేయించు కున్నారు. డబ్బులు ఇస్తామని చెప్పి ఇప్పటికి డబ్బులు ఇవ్వడం లేదు మాకు చాల ఇబ్బందిగా ఉంది. గతంలో మున్సిపల్ సాదారణ సమావేశంలో జగిత్యాల కలెక్టర్ ఈ వాహనాలకు సంభదించిన, మహిళ కూలీలకు సంభదిచిన డబ్బులు వెంటనే అందజేయాలని అదేశించినప్పటికి ఇప్పటికి మాకు డబ్బులు ఇవ్వలేదని మాకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు అవుతుందని, అధికారులు ఇప్పటికికైన స్పందించి మాకు వచ్చే డబ్బులు మాకు ఇప్పించగలరని కోరుతున్నాము.

**సంబంధిత అధికారులతోని విషయం తెలుసుకుంటా.. బోనగిరి నరేష్**

**జగిత్యాల మున్సిపల్ కమీషనర్**



జగిత్యాల పట్టణంలో రెండవ పట్టణ ప్రగతిలో 28 రోజుల పాటు మహీళా కూలీలతో, జెసిబి, బ్లేడ్ ట్రాక్టర్స్, ట్రాక్టర్లతో పనులు చేయించుకున్నారని నాదృష్టికి వచ్చింది, కాని ఇట్టి విషయమై సంబందిత శాఖ అధికారులతోని సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర నివేదిక తెప్పించుకోని, పూర్థి విషయం తెలుసుకొన్న తరువాతనే నిర్ణయించడం జరుగుతుంది అన్నారు.

# అభివృద్ధిలో దూసుకు పోతున్న తెలంగాణ

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణ పనుల శిలాఫలకంను ఎమ్మెల్యే చందర్ ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతం నిధులకు నోచుకోక అభివృద్ధికి అమడ దూరంలో ఉండేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణగా ఏర్పడ్డాక మన నిధులు మనకే ఉండటంతో సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పాలకుర్తి మండలం కుక్కలగుడూర్‌లో రెండు కోట్ల రూపాయల డిఎంఎఫ్‌టి నిధులతో హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణం జరుగుతుందని చెప్పారు. కేవలం అభివృద్ధి దిశగానే కాకుండా సంక్షేమానికి సైతం సిఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరేతర రాష్ట్రంలో కూడా లేవని అన్నారు. రాబోయే రోజుల్లో సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని, బిఆర్ఎస్ దేశంలో ఎదురు లేని రాజకీయ శక్తిగా ఏర్పడాలని, దీనికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో కుక్కలగుడూర్ సర్పంచ్ గొంద్రు చంద్రయ్య, ఉప సర్పంచ్ కుక్క సరస్వతితోపాటు వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, పాలకుర్తి మండల గ్రామ సర్పంచ్‌లు మల్లెత్తుల శ్రీనివాస్, కోంద్ర రాజేశం, పల్లె అశోక్, కోల లత, నాయకులు వ్యాల రాంరెడ్డి, అల్లం రాజయ్య, సందెల మల్లేష్, పున్నం సాగర్ తదితరులున్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

**- ఆర్జీ I జిఎం కల్వల నారాయణ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ నెల 23న ఆర్జీ 1 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తామని జిఎం కల్వల నారాయణ అన్నారు. బుధవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ నెల 20న గృహ శోభ పోటీలు నిర్వహించడం జరిగిందని, అదేరోజు దీపాలంకరణ పోటీలు చేపట్టినట్లు చెప్పారు. 21న వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, సన్మానాలు, బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. జబర్దస్త్ నటులతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ఏర్పాట్ల పరిశీలన...:** ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో స్థానిక సింగరేణి స్టేడియంలో చేపడుతున్న ఏర్పాట్లను జిఎం కల్వల నారాయణ పరిశీలించారు. సమావేశంలో, ఏర్పాట్ల పరిశీలనలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, పర్సనల్ డిజిఎం లక్ష్మినారాయణ, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, సీనియర్ పర్సనల్ అధికారులు బంగారు సారంపాణి, శ్రావణ్ ఇతర అధికారులున్నారు.

# ఆదివాసులకో న్యాయం, కవితకో న్యాయమా..?

**- బీసీ రిజర్వేషన్ల కోసం మోడిని నిలదీయాలి**

**- సెక్రటేరియట్ బదులు టాయిలెట్స్ నిర్మించండి**

**- డాఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర అధ్యక్షులు బహుజన్ సమాజ్ పార్టీ**

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :** వందకోట్ల పేదల డబ్బు దోచుకొని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పంపి లిక్కర్ స్కాం చేసిన ఎమ్మెల్సీ కవితకు ఒక న్యాయం, తిండి కోసం ఇరవై ఏళ్లుగా పోడు చేసుకున్న అదివాసులకు కంతో న్యాయమా అని డాఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో సోమవారం బీఎస్పీ పార్టీ పాదయాత్ర 149 వ సందర్భంగా మండలంలోని అంకంపల్లె, వెన్నంపల్లి, కూనారం, పేడపల్లి, ఆసనపల్లి గ్రామాలలో పాదయాత్ర జరిపిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పోలీసులు విచారణ జరిపి చార్జిషీట్‌లో పేరున్నా కూడా కవిత భంగుళాల్లో ఉంటే, ఆదివాసులు మాత్రం తిండికోసం పోడు చేసుకున్నందుకు అన్యాయంగా హత్యాయత్నం కేసు పెట్టి జైలుకు పంపారని, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా పోడు భూమికి పట్టాలిస్తామని హామి ఇచ్చి, సర్వేల పేరుతో డ్రామా చేసి ఆఖరికి పట్టాలివ్వకుండా జైలుకు పంపారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం లక్షల ఎకరాల అసైన్డ్ భూమి కబ్జా చేసిందని, కేవలం రెండువందల గజాల జాగ ఇచ్చి నాలుగు ఎకరాల భూమి లాక్కుంటున్నారని మండిపడ్డారు. సంగ్రామ యాత్ర చేస్తున్న సంజయ్, బిసి బిడ్డ అయ్యుండి బిసి రిజర్వేషన్ల కోసం ఎందుకు మోడిని నిలదీయడం లేదని నిలదీశారు. దమ్ముంటే బిసి కులగణన చేసి, రిజర్వేషన్లు పెంచాలని మోడిని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా తమిళనాడు, జార్ఖండ్, చత్తీష్ ఘడ్ రాష్ట్రాల వలే ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ ఉన్నా బిసిలకు ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రశ్నించారు. పోలీస్ నియామకాల్లో లాంగ్ జంప్ 3.8 మీటర్ల నుండి నాలుగు మీటర్లకు పెంచడం వల్ల వేలాదిమంది అభ్యర్థులు నష్టపోతున్నారని, ఎలాంటి శిక్షణ ఇవ్వకుండా, గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాల్లో మౌళిక సదుపాయలు కల్పించకుండా ఈవెంట్స్ నిర్వహించడం వల్ల విద్యార్థులు చనిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం లాంగ్ జంప్ 3.8 మీటర్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని జిల్లా కేంద్రంలోనే కరెంట్ లేని గుడిసెలు ఉన్నాయని, కనీసం కరెంట్ సౌకర్యం కల్పించలేని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చాలా మంది పేదలకు ఇళ్లు లేక చీరలు కట్టుకొని నివసిస్తున్నారని, ప్రభుత్వం పెద్దపల్లి కుందారం దగ్గర రైల్వే ట్రాక్ మీద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. వాల్ల ఫాంహౌస్ లకు అద్దం లాంటి రోడ్లు వేసుకొని, మనకు మాత్రం కనీసం సరైన రవాణా సౌకార్యాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. కూనారం గ్రామంలో యాభై ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పేదల భూమికి ఇప్పటివరకు పట్టాలివ్వలేదని, గ్రామస్థులు వ్యవసాయం చేస్తే రైతుబంధు దోపిడి వర్గాలకు పోతున్నాయని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. బహుజన రాజ్యంలో పేదల భూములన్నిటికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. నాలుగు వందల మంది విద్యార్థులున్న చోట ఒకే టాయిలెట్ ఉండడం ఏంటన్నారు. 2వేల కోట్లతో సెక్రటేరియట్, ఏడువందల కోట్లతో కంట్రోల్ సెంటర్ నిర్మించే బదులు టాయిలెట్స్ నిర్మించి విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందించవచ్చని సూచించారు. ఈ బాధలన్ని పోవాలంటే బహుజన రాజ్యం రావాలని, అందుకు ఏనుగు గుర్తుకే ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హనుమయ్య, అసెంబ్లీ ఇంచార్జి దాసరి ఉష, జిల్లా ఇంచార్జి శేఖర్, జిల్లా అధ్యక్షులు దుర్గయ్య, జిల్లా మహిళా కన్వీనర్ స్వప్నగౌడ్, శారధ, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



# ఇలాగైతే లోపలికి వెళ్లేది ఎలా..?

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** నిత్యం వివిధ సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చేవారు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణం విశాలంగా ఉంటుంది. ఆవరణలో ఎన్ని వాహనాలను అయినా నిలుపవచ్చు, కానీ మండల అధ్యక్షురాలి వాహనం మాత్రం పోర్టికో కింద ద్వారానికి అడ్డంగా నిలపడంతో లోపలికి వెళ్లేందుకు ఇక్కట్లు పడుతున్నారు. తోవ మధ్యలో అధ్యక్షురాలి కారు, వాహనాలు అడ్డంగా ఉండడంతో పనులు నిమిత్తం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



# అవినీతికి అలయంగా సెస్ సంస్థ

- స్క్రాప్‌ని వదలని నాయకులు - కాంగ్రెస్ ఎమ్మెల్సీజీవన్ రెడ్డి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల జిల్లాలోని సెస్‌లో అవినీతికి అలయంగా మారుతుందని, సెస్‌లోని స్క్రాప్‌ని కూడా వదలలేదని కాంగ్రెస్ ఎమ్మెల్సి జీవన్ రెడ్డి అరోపించారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సెస్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. సెస్ ఎన్నికలు నాలుగు శాసన సభ సభ్యులకు ప్రభావితం చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు 30 వేల కోట్ల నష్టల ఉబిలో కురుక పోయిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో రాయితీలతో ఉపకరణ అందించడం జరుగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబందు అందించి రాయితీలను అందించడం లేదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం గెలిచిన తరువాల రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్‌పైన సంతకం చేయడం జరిగిందన్నారు. బోగ్గు, వాటర్ ఉన్న ప్రదేశాలు రామగుండం, కోత్తగుడెంలో థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయలి కాని యాదద్రిలో చేయడంతో రవాణ ఖర్చు పేరుగుతాయని అన్నారు. ప్రజల విద్యుత్ సమ్యసలపై ప్రశించే గోంతులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలింపిచాలని అన్నారు.

**గ్రామగ్రామంలో పాదయాత్ర నిర్వహించాలి:** అఖిల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గ్రామగ్రామన హత్‌సేహత్ అబియన్ జోడో యాత్రను నిర్వహించుకోవాలని ఎమ్మెల్సి జివన్ రెడ్డి కార్యకర్తలకు పిలునిచ్చారు. రాహుల్ గాంధి జోడో యాత్ర ముగింపు సందర్బంగా క్షేత్ర స్థాయిలో గ్రామగ్రామన, బూత్, బ్లాక్ వారిగా అభియన్ యాత్ర నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.

**డ్రగ్ కేసులో షాంపిల్స్ అందించి నిజాయితిని నిరుపించుకో...:** డ్రగ్ కేసులో షాంపిల్స్ అందించాలి కాని వెంట్రుకలు, కిడ్ని తీసుకో అనడం కాదని కరీంనగర్ మాజి ఎంపి పొన్నం ప్రభకర్ అన్నారు. బండి సంజయ్ సవాల్ స్వీకరించి షాంపిల్స్ అందించి నిజాయితిని నిరుపించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు డబుల్ బ్రేడ్ రూంల ఇండ్లు, మానేరు నిర్వసితుల సమస్యలు పరిష్కరించడం లేదుకాని వేంట్రుకలు తీసుకో అనడం కాదని అన్నారు. వేములవాడ అలయానికి సంవత్సరం నిధులు మంజురు చేయడం లేదని అరోపించారు. గతంలోనే పిసిసి అధ్యక్షుడు షాపింల్స్ ఇవ్వలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్, మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, అకునూరి బాల్ రాజ్, సూర దేవరాజ్, కాముని వనిత, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- జగిత్యాలలో 340 కోట్లతో 4520 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు
- 225 కోట్లతో పనులు పూర్తయ్యాయి - 9.6 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ
- అర్హులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు - దళారులను నమ్మి మోసపోవద్దు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలనీ కేసిఆర్‌నగర్‌లో 4520 డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో 9 కోట్ల 6 లక్షలతో మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి 340 కోట్ల నిధులతో 225 కోట్ల పనులు పూర్తి అయ్యా యన్నారు. సిఎం నిధుల నుండి 10 కోట్ల మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ప్రశాంత్ రెడ్డి చొరవతో 25 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. దేశం మొత్తంలో ఇంత పెద్ద మొత్తంలో డబుల్ బెడ్‌రూం ప్రాజెక్ట్ ఎక్కడా లేదని అన్నారు. డబుల్ ఇండ్ల మంజూరులో 12 శాతం ముస్లింలకు, 15 శాతం దళితులకు, 7 శాతం ఎస్టీలకు ఇబిసి, ఓసిలకు మిగితా శాతం వర్తిస్తాయన్నారు. 360 యాప్ ద్వారా నిజమైన అర్హుల జాబితాను గుర్తిస్తారని అన్నారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా ఇండ్ల మంజూరు ఉంటుందని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, కలెక్టర్ అధ్యక్షతన మంజూరు జరుగుతుందని ఇప్పటికే సర్వే పూర్తి అయిందన్నారు. ధరఖాస్తు చేసుకోలేని వారు ధరఖాస్తు చేయాలని కోరారు. జగిత్యాలకు ఇప్పటి వరకు 700 కోట్లపైగా నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఎమ్మెల్సీ కవిత సహకారంతో నేడు 4520 ఇండ్ల మంజూరు అయ్యాయని, ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజయ్ కవితకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.



**సమీకృత కలెక్టరేట్ వల్ల ప్రజలకు మెరుగైన సేవలు..**

**2 కోట్లతో నూతనంగా గ్రంథాలయ భవన నిర్మాణం..**

ఈ 5 సంవత్సరాల కాలంలో జగిత్యాలకు 6 జూనియర్ కాలేజి, 2 రెసిడెన్షియల్ కాలేజి, 1 మహిళ డిగ్రీ కాళాశాల మంజూరు అయ్యాయని, 40 కోట్లతో 1 లక్ష 20 వేల మీటర్ల భగీరథ పైప్‌లైన్, 7 కోట్లతో పంపు ఏర్పాటు ద్వారా టిఆర్‌నగర్‌లో ఇళ్ల పట్టాలు అందజేయనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. బస్తీ దవాఖాన, మన ఊరు- మన బడి గొప్ప కార్యక్రమం అని, మార్కెట్లనున అభివృద్ధి చేసుకున్నామని అన్నారు.

**జగిత్యాలలో నూతన రహదారులు నిర్మాణం..**

**అన్ని కుల సంఘ భవనాలకు నిధుల మంజూరు..**

రాష్ట్రంలో మొట్టమొదటి మాస్టర్ ప్లాన్ జగిత్యాలకు మంజూరు అయిందని అన్నారు. మానవ వ్యర్థాల కోసం 2 కోట్లతో ఎఫ్ఎస్‌టిపి ఏర్పాటు చేశామని, డబుల్‌బెడ్‌రూం నిర్మాణం పూర్తి చేయటమే కాదు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కమిషనర్ డా.నరేష్, ఈఈలు రహమాన్, శేఖర్ రెడ్డి, డిఈలు రాజేశ్వర్, మిల్లింగ్ జలేంధర్‌రెడ్డి, డిఎస్‌పి ప్రకాష్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్సిడీ రుణాల కోసం అర్హులైన మైనారిటీలు దరఖాస్తు చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆర్థిక అభ్యున్నతి, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సబ్సిడీ రుణాల కోసం జిల్లాలోని అర్హులైన మైనారిటీలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి వేంరాజ్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థిక అభివృద్ధి, సాధారణ అభ్యున్నతి కోసం, వ్యాపార యూనిట్‌ల ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ ద్వారా ఆర్థిక సంవత్సరం 2022-23లో తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింలు, సిక్కులు, పార్సీలు, బౌద్ధులు, జైనులకు కేటగిరి 1, 2 కింద బ్యాంక్ లింకేజీ ద్వారా సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి గ్రామీణ ప్రాంతంలో కుటుంబ ఆదాయం లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో ఉన్న వారు 2 లక్షల లోపు ఉండి తెల్ల రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న ఆసక్తి గల నిరుద్యోగ మైనారిటీల నుంచి వెబ్ సైట్ ద్వారా 2023 జనవరి 5లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని వేరాజ్ మహమ్మద్ ఆ ప్రకటనలో తెలిపారు.

వార్త కథనానికి స్పందన

# తక్షణమే పాఠశాల ప్రహరీ నిర్మాణంకై నోటీసులు

- స్పందించిన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి



ప్రహరీలు, గేట్ లేని ప్రైవేట్ స్కూల్స్ సేఫేనా ?

కనీస సౌకర్యాలు ఉన్నట్లేనా?
అర్హులైన డ్రైవర్లు ఉన్నారా?
విద్యార్థులపై అపరిచిత దాడులు జరిగితే బాధ్యులు ఎవరు ?
పాఠశాలలపై విద్యాశాఖ తనిఖీలు, నిఘా ఉన్నట్లేనా ?

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రహరీలు, గేట్ లేని ప్రైవేట్ స్కూల్స్ సేఫేనా అంటూ గత వారం రోజుల కిందట ప్రభాతవార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన చిగురుమామిడి మండల విద్యాశాఖ సదరు రేకొండ ప్రైవేట్ స్కూల్‌కు నోటీసులు ఇచ్చినట్లు విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి బుధవారం రోజున ప్రభాతవార్తకు తెలిపారు. ఒక నెల రోజుల్లోగా తమ పాఠశాల చుట్టు కంచె గానీ ప్రహరీ గానీ ఏర్పాటు చేయనున్నట్లు రేకొండ ప్రైవేట్ స్కూల్ విద్యాశాఖకు లేఖ ద్వారా తెలిపినట్లు సమాచారం. మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అనుమతుల రెన్యువల్ కూడా సకాలంలో టైమ్ ప్రకారం చేయాలని, ఓ పాఠశాల అనుమతి కూడా మార్చి 2023 వరకు మాత్రమే ఉన్నదని తొందరగా రెన్యువల్ చేయించుకోవాలని లేదంటే చర్యలు తప్పవని విద్యాశాఖ అధికారి అంటున్నారు. విద్యార్థి పాఠశాలకు వచ్చిన సమయం నుండి పాఠశాల విడిచి వెళ్ళు సమయం వరకు పూర్తి బాధ్యత సంబంధిత స్కూళ్లపైనే ఉంటుందని, విద్యార్థులతో పాఠశాలకు సంబంధించిన ఏవైనా పనులను చేపించినట్లు తమ దృష్టికి వచ్చినట్లు అయితే విద్యాశాఖ పరంగా చర్యలు తప్పవని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలను హెచ్చరిస్తున్నారు.

## ప్రజాస్వామ్యం ముసుగులో
# హక్కుల ఉల్లంఘనలు

- ప్రశ్నించే గొంతుకలను నొక్కి... పౌర హక్కులకు భంగం
- ప్రజా సమస్యలపై పోరాడటమే కమ్యూనిస్టుల లక్ష్యం
- ఎన్నికలలో ఎత్తుగడలోనే రాష్ట్రంలో పొత్తు - గవర్నర్ల వ్యవస్థ రద్దుకై 29న ధర్నాలు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి




**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని, ప్రజాస్వామ్యం ముసుగులో పౌరుల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ పౌరహక్కులను హరించి వేస్తున్నారన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మైనార్టీలపై దాడులకు పాల్పడుతూ మతోన్మాదాన్ని విస్తరిస్తోందన్నారు. మరోవైపు ప్రభుత్వాలను పడగొడుతున్నారని ఇప్పటికే దేశంలో 8 రాష్ట్రంలో ప్రభుత్వాలను పడగొట్టారన్నారు. ఇప్పుడు ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పడిందన్నారు. కల్పించేందుకు పోరాటలపై తీర్మానం చేసిందన్నారు. రాష్ట్ర సమస్యలలో ప్రధానంగా ఇండ్ల సమస్యలనున తీసుకున్నామని వెంకట్‌రెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పోయే డబుల్ బెడ్ రూమ్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే స్వంత జాగ ఉంటే 3 లక్షలు ఇవ్వడం కాదని 5 లక్షలకు పెంచి ఇస్తే అర్థం ఉంటుందన్నారు. 2014 కటాఫ్‌తో ఎందరో నిరుపేదలు ఆసరా పెన్షన్‌కు అర్హత కోల్పోయారని రెలాక్సేషన్ కల్పించి నిరుపేదలకు పెన్షన్ పొందే సదుపాయం కల్పించాలని సిఎం కెసిఆర్‌ను కోరారు. రాజకీయ ఎత్తుగడలో పొత్తులు ఉంటాయని రాష్ట్రంలోనూ పోరాటం పోరాటమే పొత్తులు పొత్తులేనని చాడ వెంకట్‌రెడ్డి చెప్పారు. ఈ నెల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, సహాయ కార్యదర్శి భూమేశ్వర్, బిసి నాయకులు శ్రీనివాస్, బిడీ సంఘ నాయకులు దేవదాస్, ప్రకాష్‌లు ఉన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన సిపిఐ నాయకులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో తంగళపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీ కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని గంపగుత్తగా ఆదాని, అంబానీలకు కట్ట బెడుతున్నారని ఆరోపించారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి రైతుల నడ్డివిరిచే విధంగా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకపోవడం దురదృష్టకరమని ప్రధానంగా హుజురాబాద్ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు దళిత బంధు ఇచ్చి దళితులను ఆర్థికంగా ఎదిగేలా చేస్తానని చెప్పి ఇప్పటి వరకు కూడా ఆ విషయం మరుగున పడే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు 25 శాతం మందికి కూడా డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదని తెలిపారు. నివేశన స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వృద్దులు, వితంతువులు వికలాంగులకు ఫించను ఇవ్వాలని పర్శరాములు, ఎనగంటి రాజమల్లు, అనిల్, ప్రసాద్, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
బండి సంజయ్‌పై మంత్రి కేటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ, బుధవారం మండలంలోని బద్దెనపల్లి ప్రధాన రహదారిపై బిజెపి నాయకులు మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు, ఎంపీటీసీ రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ తన స్థాయిని దిగజారి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తంబాకుకు, లవంగానికి తేడా తెలవకుండా కేటిఆర్ మంత్రి ఎలా అయ్యాడో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ఇది రాజుల పరిపాలన కాదని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇక్కడ పడేవారు ఎవరూ లేరని, నువ్వు ఒక్కటంటే మేము పది అంటామని, నీ దొర పోకడలు ఇక్కడ నడువవని అన్నారు. అవినీతికి పాల్పడిన వ్యక్తిని మీ పార్టీ నుంచి సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా ఎలా నిలబెట్టావని ప్రశ్నించారు. సెస్‌లో జరిగిన అవినీతిలో నీకేమైనా వాటా ఉందా అని మంత్రి కేటిఆర్‌ను నిలదీశారు. దొరహంకార మాటలు మాట్లాడితే బాగుండదని, నిన్ను ఇక్కడి నుండి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, త్వరలోనే నిన్ను సిరిసిల్లకు రాకుండా చేస్తామని మంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి రాగుల రాజిరెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు మంచికట్ల ప్రసాద్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, బోనుగాని రంజిత్, సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సెస్‌ను సంస్థను కాపాడే వ్యక్తిని గెలిపించండి

**చందుర్తి, ప్రభాతవార్త :**
సెస్ ఎన్నికల్లో అవినీతిపరులకు బుద్దిచెప్పి, సెస్ సంస్థను కాపాడే వ్యక్తినే భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సెస్ డైరెక్టర్ అభ్యర్థి ఏనుగుల కనకయ్య అన్నారు. చందుర్తి మండలంలో బండపల్లి, ఎన్గల్, రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపలిల , అనంతపల్లి గ్రామాలలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామితో కలిసి సెస్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒకసారి సర్పంచ్‌గా, సెస్ డైరెక్టర్‌గా ప్రజా జీవితంలో పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి కాబట్టి మన మండలంలో సెస్ వినియోగదారులందరికీ సేవలందించే భాగ్యాన్ని కల్పించాలన్నారు. అధికార పార్టీ నాయకులు సెస్‌ను అవినీతిగా మార్చారని, మళ్ళీ డైరెక్టర్ పోస్టులను నామినేటెడ్ చేస్తే కోర్టుకు వెళ్లి ఎన్నికలు తెచ్చానని గుర్తు చేశారు. అవినీతి పరులకు బుద్దిచెప్పి బీసీ బిడ్డ తనను గెలిపించాలన్నారు. ఒక రైతు బిడ్డగా రైతుకుండే సమస్యలు ఏంటో తెలిసినటువంటి రైతు కుటుంబంలో పుట్టిన బిసిని గెలిపించుకోవాల్సిన బాధ్యత చందుర్తి సెస్ వినియోగదారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, చందుర్తి మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు పొద్దుపొడువు లింగారెడ్డి, మాజీ సింగిల్విండో చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, బొంత సురేందర్‌రావు, ముస్కు మల్లారెడ్డి, గంప పవన్, ఏనుగుల లచ్చిరెడ్డి, న్యాత లడ్డు నవీన్, చింతలపల్లి మహిపాల్‌రెడ్డి, మ్యాకల పర్శరాములు, కనకరాజు, అంచ రామ్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, దేవస్వామి పాల్గొన్నారు.



# బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, చిరంజీవి మాట్లాడుతూ కేంద్రం నుంచి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూపాయి నిధులు తేనోడు పార్లమెంట్లో నోరు లేనోడు అని న్నిటి రోజు కేటీఆర్ సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో బండి సంజయ్ గురించి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపీగా ఉండి కేంద్రం నుంచి రూపాయి నిధులు తేనోడు పార్లమెంట్‌లో నోరు లేనోడు బండి సంజయ్ అని అన్నారు. జిల్లాకు ఏం తెచ్చినవో చెప్పరా బాబు అంటే చెప్పే దమ్ము లేని నాయకుడు బండి అని వెల్లడించారు. బిజెపి నాయకులు ప్రొద్దున లేస్తే చిల్లర రాజకీయాలు చేయడం మతాల చిచ్చులు రేపడం ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నారని బిజెపి నాయకులు కేటిఆర్‌పై అవాకులు చెవాకులు పేలడం అమానుషమని అన్నారు. అన్ని రంగాల్లో సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి చేస్తున కేటిఆర్‌పై మరోసారి విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ నాయకులు అవధూత మహేందర్, కొత్త సంతోష్, నక్క ప్రేమ్, చిలువేరి సంజీవ్, గుగ్గిల్ల సంజీవ్, చీమల ప్రశాంత్ యాదవ్, జంగం ప్రశాంత్, అమర్‌రావు, పూర్ణచందర్, చిలుక రఘు, సిలివేరి రాజు, రమేష్, రవీదర్‌రావు, పయ్యావుల వినయ్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకే ఓటేస్తే రైతుల మోటార్లకు మీటర్లు వస్తాయి

**వేములవాడ, ప్రభాతవార్త :**



సెస్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే రైతుల మోటార్లకు మీటర్లు వస్తాయని సిపిఎం వేములవాడ డివిజన్ కన్వీనర్ ఎరవెల్లి నాగరాజు అన్నారు. బుధవారం వేములవాడ డివిజన్ సిఐటియు కార్యాలయంలో సిపిఎం డివిజన్ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ 2020 నూతన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతుల మోటార్లకు మీటర్లు బిగించి పన్నులు వసూలు చేయాలని తద్వారా రైతులను ఆత్మహత్యలవైపు ఉసిగొలిపేటువంటి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వాగ్దానం చేసిన బిజెపి సర్కార్ మూడు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి 750 మంది రైతులను పొట్టనబెట్టుకుందన్నారు. దేశంలో అనేక చోట్ల ఉన్న థర్మల్ విద్యుత్ ప్లాంట్లను కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా అమ్ముతుందన్నారు. ఎన్‌టిపిసి, విశాఖ స్టీల్ ప్లాంట్, భూపాలపల్లి బొగ్గు గనుల వంటి కీలక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతుందన్నారు. గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. మతోన్మాద మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప మానవాళి అభివృద్ధి బిజెపికి పట్టదన్నారు. వేములవాడ డివిజన్ 7 కేంద్రాల్లో జరుగుతున్న సెస్ డైరెక్టర్ ఎన్నికల్లో సుమారు 85 వేల మంది ఓటర్లు బిజెపి వ్యతిరేకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు ఎంపికలో పారదర్శకతను పాటించి అర్హులైన దళితుందరికీ దళితబంధు మంజూరు చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు మూడు లక్షల రూపాయల చొప్పున ఇస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. ఫిబ్రవరి మాసంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న దశల వారీ పోరాటాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు ముక్తికాంత అశోక్, జవ్వాజి విమలక్క, గట్టు నగేష్, మామిడిల్లా పర్శరాములు, మల్లారపు ప్రశాంత్, వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డికి మద్దతుగా హేమాహేమీల ప్రచారం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



మండలంలోని పోతుగల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సందుపట్ల అంజిరెడ్డికి మద్దతుగా బకెట్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ హేమాహేమీలు ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గౌతంరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూర్ణచందర్‌రావు, సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, జితేందర్‌రావు, పందరి పలువురు రాష్ట్రస్థాయి నాయకులతో కలిసి గ్రామ బీఆర్ఎస్ నాయకులు ప్రతీ ఓటరును కలిసి బకెట్ గుర్తుపై ఓటువేసి అంజిరెడ్డిని గెలిపించాలని బకెట్‌తో ప్రచారం నిర్వహించగా అంజిరెడ్డికి మద్దతుగా హేమాహేమీలు రంగంలోకి దిగడంతో ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతారా లేక ప్రశ్నించే నాయకుల వైపు ప్రతిపక్షాలకు మొగ్గు చూపుతారా అనే చర్చలు ప్రజల్లో జోరుగా సాగుతున్నాయి.

## మండలంలో బీఆర్ఎస్ సెస్ ఎన్నికల ప్రచారం

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ మండలంలోని మల్లారం, హన్మాజీపేట గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరపున సీనియర్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి ఆకుల దేవరాజం బీరువా గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ ఎన్నికల ప్రచారంలో రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏష తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలమ బాల్‌రెడ్డి, రూరల్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కట్కం మల్లేశం, రూరల్ మండల సర్పంచులు పందుగ తిరుపతి, జంకె విజయ శ్రీనివాస్‌రెడ్డి, మల్లారం గ్రామ ఎంపీటీసీ మల్లారం తిరుపతి, ఉపసర్పంచులు జంకె మధు, ఎల్లాల దశరథ: రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తీగల దేవరాజంగౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు, గ్రామాల కుల సంఘాల నాయకులు, గ్రామల ప్రజలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి 37వ జన్మదిన వేడుకలు

**-- స్పందన ఆనాధ ఆశ్రమంలో ఘనంగా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**-- వృద్ధులకు, వితంతువులకు పట్టు చీరల పంపిణీ**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

భారత రాష్ట్ర సమితి హుజురాబాద్ నియోజకవర్గ యువ నాయకుడు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి 37వ జన్మదిన వేడుకలు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, 19వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో వార్డు కౌన్సిలర్లు, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి 37వ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహి ంచారు. అదే విధంగా 20 వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధ - సదానందం ఆధ్వర్యంలో 20వ వార్డులోని స్పందన ఆనాధ ఆశ్రమంలో వార్డు ప్రజల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. 10వ వార్డులోని బేరాక చర్చిలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి వృద్ధులకు, వితంతువులకు పట్టు చీరల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న - కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ అధ్యక్షులు పొనగంటి సంపత్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు కడవెరుగు మమత మోహన్, బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆందోళన

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేశారు. సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ.... 8 ఏండ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసీఆర్ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, పోడు రైతులకు పట్టాలు, సొంత జాగా ఉన్న వారికి రూ. 3 లక్షల సాయం గురించి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి హామీగానే మిగిలిపోయిందన్నారు. మళ్ళీ ఎన్నికలు వస్తుండడంతో కేసీఆర్ మరో మారు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. రాబోయే



ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు గంగిపల్లి శంకర్, రాములు, సిపిఐ మహిళ నాయకురాల్లు గోగుల ప్రియాంక, కొంపెల్లి శాంత, కనకం కృష్ణవేణి, కనకం నీలమ్మ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రైల్వే పెన్షనర్స్ వేడుకలు

**-- పెన్షనర్లు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి**

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట రూరల్ సిఐ సురేష్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

పెన్షనర్లు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట రూరల్ సిఐ సురేష్ అన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రైల్వే పెన్షనర్స్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీధర్ పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా జమ్మికుంట శాఖ అధ్యక్షులు సీఈసి మెంబర్ దాసరి రాజేశ్వర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్ యొక్క హక్కులు పరిరక్షించేందుకు రైల్వే విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. డివిస్ నకారె రిటైర్డ్ మిలిటరీ అధికారి సుప్రీంకోర్టులో 1978 లో కేసు వేసి సుమారు నాలుగు సంవత్సరాలు పోరాడి గేలుపొందారని అతని కృషి వల్ల అందరికి పెన్షన్ పొందే అవకాశం కలిగిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్‌కు అన్ని విధానాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జమ్మికుంట రూరల్ సిఐ మాట్లాడుతూ... ఉద్యోగులందరూ కూడా వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీతో పాటు జనరల్ సెక్రటరీ కెవెన్ స్వామి, జాతీయ నాయకులు పి. యుగేందర్, రాజేంద్రపాల్, ఎన్‌ఆర్వీ రాజు, యాదవ్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, మాణిక్యాలరావు, శీలం మల్లేశం, వెంకట స్వామి, ఎండి. ఖాదర్ ఖాన్, ఎస్. రాజయ్య, వివిధ శాఖలను వచ్చిన రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలంలోని ఇందిరానగర్ గ్రామంలోని పలువురికి సిఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బి. శ్రీనివాస్‌కు రూ. 15వేలు, ఎ. నగేష్‌కు రూ.9500



మంజుర య్యాయి. ఈ మేరకు ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, సర్పంచ్ కాటిక వినోద లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి పంపిణీ చేశారు. ఆపదలో అండగా నిలిచిన సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెంగని రమేష్, మాజీ ఉప సర్పంచ్ కవ్వంపల్లి అంజయ్య, వార్డు సభ్యులు బండమీది శ్రీనివాస్, దొంత శంకర్, తిప్పర్తి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గంగిపల్లి సంపత్, అలువాల శంకరయ్య, బోయిని తిరుపతి, రొడ్డ రమేష్, సీనియర్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



37వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, పాలకవర్గ సభ్యులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ కార్పొరేషన్ ఆర్థిక సహాయానికి దరఖాస్తుల ఆహ్వానం

*మల్యాల, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ కార్పొరేషన్ 2022 - 2023 సంవత్సరంకు గాను మైనార్టీలకు వివిధ యూనిట్లు నెలకొల్పుటకు ఆర్థికసహాయం అందించేందుకు గాను మైనార్టీ కమ్యూనిటి నుండి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మల్యాల మండల పరిషత్ అధికారి శైలజా ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ మైనార్టీ కమ్యూనిటి కి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రంలో ఒక లక్ష యాభై వేలు, వయస్సు 22 నుండి 55 లోపు కలిగి ఉండి ఆధార్ కార్డ్, రేషన్ కార్డుతో జనవరి 5 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో కోరారు.

## డిఈ రవీంధర్‌కు సన్మానం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

ప్రమోషన్‌పై వచ్చిన రవీంధర్ డిఈ ఎంఆర్‌టి జగిత్యాలగా బాధ్యతలు స్వీకరించినందున ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి భొఖే ద్వారా స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో టిఈఈ 1104 యూనియన్ ఏ.రాజేంధర్,సిటీ సర్కిల్ ప్రెసిడెంట్,ఏ.శరత్ బాబు,సిటీ సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్,అజీజ్,సిటీ సర్కిల్ సెక్రటరీ,ప్రాంతీయ శాఖ జి చెరాలు ,ప్రెసిడెంట్ డి దేవరాజ్ కార్యదర్శిలు ఉన్నారు.

## గర్భిణులకు పండ్లు పంపిణీ చేసిన బ్లూ బీమ్ యూత్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండల కేంద్రంలోని గల బ్లూ బీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గర్భిణీలకు



పండ్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా యూత్ అధ్యక్షులు గొంటిముక్కల ప్రేమేందర్ మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలలో భాగంగా పండ్లు పంపిణీ చేశామన్నారు. గర్భిణులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పోషకాలతో కూడిన ఆహారాన్ని, పండ్లను తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గొంటిముక్కల ప్రేమేందర్, ఎంపీటీసీ చంటి, డాక్టర్ వంశీకృష్ణ, నిత్యడి గంగాధర్, యూత్ సభ్యులు శేఖర్, రాము, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, పీఓ

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణి స్త్రీలకు



నూతనంగా ప్రవేశ పెట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్‌నాయక్, పీఓ వరుణ్‌రెడ్డి, సీహెచ్‌సీ ప్రభుత్వ ఆస్పత్రిలో అధికారికంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం లోని శిశు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. న్యూట్రిషన్ కిట్ల ద్వారా గర్భిణి మహిళలకు రక్తహీనత ఎక్కువ కలిగినా మహిళలకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రం జైవంతు రావు, శ్రీరామ్ జాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వరంగా కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మాతా శిశు సంరక్షణలో భాగంగా కేసీఆర్ కిట్ల పథకాన్ని దేశంలో ఎక్కడా లేనట్లుగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని మండల ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలు బాగుంటే భావిభారతం బాగుంటుందని, అందుకే తల్లీబిడ్డ సంరక్షణ కోసం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పథకాలు ప్రారంభిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీకాంత్, జడ్పీటీసీ సభ్యురాలు ఆర్కా పుష్పలత, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గాంధారి, వైస్ ఎంపీపీ గోపాల్‌సింగ్, ఎంపీటీసీలు జాదవ్ స్వర్ణలత, గిత్తే ఆశాబాయి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు పట్టింపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది...

### -సీపీఐ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజల సమస్యలు పట్టింపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సీపీఐ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్



అన్నారు. ఈసందర్భంగా తలమడుగు మండలంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు అందరికీ ఇవ్వాలని, దళితులకు అర్హులైన ప్రతి ఒక్క దళితులకు దళిత బంధు ఇవ్వాలన్నారు. ఆదివాసీ గిరిజనుల పోడు భూముల సమస్యలు వెంటనే పరిష్కరించి పట్టాలు ఇప్పించాలని పేర్కొన్నారు. 57 ఏండ్లు నిండిన వృద్ధులకు పింఛన్ అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, దుర్వ కిషన్ ఉత్తమ్‌రావు, ఇప్ప శ్రీనివాస్ ఆత్రం, రాములు, మహిళలు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్టు గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

న్యూట్రిషన్ కిట్టు గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ట్రైనింగ్ కలెక్టర్ శ్రీజ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల



వైద్యాధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లను గర్భిణీలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ట్రైనింగ్ కలెక్టర్ శ్రీజ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మంచి పథకం తీసుకొచ్చిందని, గర్భిణులు ఆరోగ్యవంతంగా ఉంటూ ఇచ్చినటువంటి ఈ న్యూట్రిషన్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి వైద్యాధికారి వంశీకృష్ణ వచ్చాక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సేవలోనే ఉంటున్న ఆయనను పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, వైద్యాధికారి వంశీకృష్ణ, ఎంపీడీఓ రామాకాంత్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీటీసీ చంటి, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్, అబ్దుల్లా, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో బావిలో దూకిన తల్లి

**జైనథ్, ప్రభాతవార్త:** ఇద్దరు పిల్లలతో తల్లి బావిలో దూకిన సంఘటన జైనథ్ మండలంలోని బాలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. జైనథ్ మండలంలోని బాలాపూర్‌లో ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిబావిలో దూకింది. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. గ్రామస్తులు తల్లిని రక్షించారు. ఇద్దరు చిన్నారుల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. జైనథ్ ఎస్సై పెర్సిస్ బిట్ల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇంకా కేసుకు సంబంధించిన పూర్వపరాలు తెలియాల్సి ఉంది.



ఆదిలాబాద్ వార్త

## రిసెప్షన్‌కు హాజరైన జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని చింతావర్ వారి రిసెప్షన్‌కు ఆదిలాబాద్ జడ్పీ చైర్‌పర్సన్



జనార్ధన్ రాథోడ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయ్, రిసెప్షన్‌కు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట నార్నూర్ మండల వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, దావుల రమేశ్, గంగారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన గృహప్రవేశం...**

అలాగే గృహప్రవేశం కూడా ఉట్నూర్ మండలంలోని దంతాలపల్లిలో కాంపెల్లి సంతోషమ్మ, చిన్న కుమారుడు కిషన్ గృహ ప్రవేశానికి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మడావి గణేష్

జైనథ్, ప్రభాతవార్త:

ఏఐటీయూసీ అనుబంధం సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్



కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మడావి గణేష్ అన్నారు. బుధవారం జైనథ్ మండలంలోని సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈనెల 14న నుంచి చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్మికులు పొచ్చన్న, దేవన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధుల విడుదల చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే రేశా శ్యామ్ నాయక్‌కి డొంగర్ గవ్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ రాథోడ్ రాంచందర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రెండు లక్షల నిధులు కేటాయించడం పట్ల గ్రామస్తులు స్థానిక సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో పెందూర్ బాధుపటేల్, పెందూర్ బండు, మడావి దేవ్‌రావు, పెందూర్ లింబారావు, పెందూర్ కృష్ణ, కినక మనోహర్, మడావి చక్రవర్తి పాల్గొన్నారు.



# మంత్రి అల్లోలను కలిసిన టియుడబ్ల్యూజె(ఐజెయు) సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయశాఖ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని బుధవారం రోజు టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీంధర్, వెంకగారి భూమయ్యలు అక్రిడేషన్‌ల జారీ విషయమై డిపిఆర్‌వో వ్యవహరిస్తున్న తీరును మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇప్పించాలని మంత్రిని కోరారు. ఇదివరకే కమిటి సమావేశం పూర్తయిందని, జిల్లా కలెక్టర్ సైతం అక్రిడేషన్‌ల జారీ తుది జాబితాను కూడా



డిపిఆర్‌కు ఇచ్చినప్పటికి డిపిఆర్‌వో కాలయాపన చేస్తుందని అన్నారు. స్పందించిన మంత్రి అల్లోల జిల్లా కలెక్టర్ ముషారఫ్ పారూఖీ అలీకి చరవాణిలో సంప్రదించి అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడేషన్‌లు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, వేణుగోపాల్, తక్కళ్ల రవీంధర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, గాండ్ల రాజశేఖర్, కార్య దర్శులు సట్ల హనుమంత్, అసోసియేట్ కార్యదర్శి రషీద్ ఆలం, గబ్బర్, శకీల్, సాయిరాజ్‌గౌడ్, ప్రకాష్ చౌహాన్, వెంకటస్వామి, రవి పాల్గొన్నారు.

# రేపటి నుంచి లైవ్ లొకేషన్

**- సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

నిర్మల్, ప్రభాతవార్త :



జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో బుధవారం రోజు జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సి పాలిటీ, గ్రామపంచాయతీలలో చేపట్టిన పట్టణ అభివృద్ధి పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ, వాటర్ ట్యాక్స్, డంపింగ్ యార్డ్సు తదితర పనులను త్వరగా పూర్తి చేసేందు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లపై మట్టిని తొలగించాలని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని మధ్యలో గ్యాప్ లేకుండా చూడాలని, పిచ్చిమొక్కలు తొలగించాలన్నారు. రేపటి నుంచి లైవ్ లొకేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎంపిడివో, ఎంపివో, సెక్రటరీలు, ఫీల్డ్‌లో ఉండాలని డిపివో, డిఆర్‌డివో కలెక్టరేట్ నఉంచఇ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించేలా చూడాలని, అసలు గ్రామాల్లో ట్రాక్టర్లు తిరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ప్రతీ మండలాల వారీగా ఎప్పటి వరకు క్లీన్ చేస్తారని సంబంధిత అధికారులను అడుగగా వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. సానిటేషన్‌పై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, డిఆర్‌డివో విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్లు సంపత్, రత్నాకర్, ఎంపిడివోలు, ఎంపివోలు, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణి

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో బుధవారం ఎంపీపీ డోకె రోజారమణి, జడ్పిటిసి పంద్రం పుష్పలత గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను, ఏఎన్‌ఎంలకు ఏకరూపం దుస్తులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అందరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గర్భిణి స్త్రీలు రక్తహీనతతో బాధపడకుండా ఉండడం కోసం న్యూట్రిషన్ కిట్లను అందిస్తుందని కావున ఈ కిట్లను వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు. 55 మంది గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు, 12 మంది ఏఎన్‌ఎంలకు ఏకరూప దుస్తులను పంపిణి చేసినట్లు డాక్టర్ సుంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్రంగి శారద, ఎంపిటిసిలు పర్వీన్ సుల్తానా, లంగారి శ్రీనివాస్,నాయకులు డోకె వెంకన్న, ఇస్తారి, హెచ్‌వి రేణుక, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :

మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో నేడు గురువారం రోజు నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పాల్గొననున్నట్లు ముధోల్ ఎంపిపి ఆయేషా అఫ్రోజ్ ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేడుక కార్యక్రమం సాయంత్రం 4.30 గంటలకు జరుగనుందని తెలిపారు. క్రైస్తవుల ప్రఖ్యాత పండుగ క్రిస్మస్‌కి ప్రతీయేటా ప్రభుత్వం ఆధ్వర్యంలో కానుకలు అందించి ఘనంగా వేడుకలను నిర్వహిస్తుంది. నేడు జరుగబోయే ఇట్టి కార్యక్రమానఇకి జడ్పిటిసి, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఏసు ప్రభువును ఆరాధించే వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లాలోని అన్ని స్థానాలకు పోటీ చేస్తాం

**- జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ రాథోడ్ సుభాష్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలకు కూడా ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందని పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాథోడ్ సుభాష్ అన్నారు. ఇంటివద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో ప్రతీ మండలాల్లో పార్టీ బలోపేతం చేస్తున్నామని, ప్రతీ మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా మారడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. అదేవిధంగా త్వరలో తెలంగాణలో అన్ని నియోజకవర్గాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోయిజ్‌ఖాన్, సాయి, ఎస్‌డి అల్తాఫ్, అజ్మత్‌ఖాన్, సర్జన్, తబరేజ్, సాజిత్ లు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

జైనూర్,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపేట ఇస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఎంపిపి కుమ్ర తిరుమలతో కలిసి న్యూట్రిషన్ కిట్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నిర్మూళనకు ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లు అందిస్తుందన్నారు. దీంతో పౌష్టికాహార లోపం, రక్తహీనత తగ్గుతుందని తెలిపారు. ఉషెగాం ప్రభుత్వ ఆసుపత్రిలో వైస్ ఎంపిపి నాయకులతో కలిసి న్యూట్రిషన్ కిట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచన పార్వతి లక్ష్మణ్, నాయకులు మెస్రం అంబాజిరావు, వైద్యుడు అశోక్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## నిర్మల్ వార్త

# హమాలీలకు అంబేద్కర్ సంఘం మద్దతు

నిర్మల్ , ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న హమాలీలకు ఖానాపూర్ అంబేద్కర్ సంఘం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అద్యక్షులు రసమల్ల అశోక్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కార్మికుల కోసం అనేక చట్టాలు చేసినప్పటికీ చట్టాల అమలు జరుగకపోవడం ఘోరమని అదేవిధంగా హమాలీల డిమాండ్‌లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారకు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్, మాల మహానాడు జిల్లా కన్వీనర్ నేత శ్యామ్, రాజ్‌కుమార్, రాజేశ్వర్, రాకేష్ రాజన్న, నరేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతి

ముధోల్, ప్రభాతవార్త :




తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లయ్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు బుధవారం తహసిల్దార్ శ్యామ్ సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఒప్పందం అమలు చేయాలని అన్నారు. జీవోను వెంటనే విడుదల చేయాలని కోరారు. హమాలీ రేట్లు రూ.22 నుంచి 30కు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జహీర్, శివాజీ, గౌతమ్, బదర్, కొండిబా, హైమద్, శంకర్, దిగంబర్, తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా... పలువురికి గాయాలు

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి వద్ద బుధవారం సాయంత్రం ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. కాగజ్‌నగర్ నుండి కుకుడ గ్రామానికి ఏడుగురు ప్రయాణికులతో వెళ్తున్న (టీఎస్01యూబి 6496)ప్యాసింజర్ ఆటో సలుగుపల్లి పల్లె ప్రకృతివనం మూల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుకింద పడడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులకు వాహనాల్లో ఎక్కించుకోకూడదని, మద్యం మత్తులో వాహనాన్ని నడిపినట్లయితే చర్యలు తప్పవని అలాగే మూల మలుపుల వద్ద తప్పనిసరిగా గమనిస్తు వాహనాలు నడపాలని ఆయన సూచించారు.

# తల్లి బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది

## ప్రభుత్వ విప్ బాల్క సుమన్

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



తల్లి బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించిన కేసిఆర్ న్యూట్రిషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తక్కువగా ఉండడంతో ప్రసవ సమయంలో ఆడబిడ్డలు మృతి చెందుతున్నారని దీనికి కలత చెందిన సీఎం కేసిఆర్ ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ప్రతిష్టాత్మకంగా ఈ న్యూట్రిషన్ కిట్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఏకకాలంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కిట్ విలువ రూ. 2 వేల వరకు ఉంటుందని, ఇందులో పౌష్టికాహారాన్ని అందించే 7 వసుత్వఉలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన వసతులను, అత్యాధునిక వైద్య పరికాలను సంక్షేమ పథకాలను పొందుపర్చడంతో ప్రసవాల రేటు పెరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే విధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ల కొతర లేకుండా నూతన వైద్యులనునియమించేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్య ఆరోగ్య వ్యవస్థ పటిష్టంగా తయారైందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం చొరవ తీసు కుంటుందని వెల్లడించారు. కుమ్రం భీం జిల్లాలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రతీఒక్కరు కృషిచేయాలని ఈ సందర్భంగా వివరించారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలో రక్తహీనత తగ్గిటంతో పాటు పట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం కేసిఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నూతన పథకం జిల్లా వ్యాప్తంగా 4018 గర్భిణీలు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికి కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వీటిని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, ఎంపీపీ మల్లికార్జున్ యాదవన; జడ్పిటిసిల ఫొరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మార్కెట్ కమిటి చైర్మన్ గాధవేణి మల్లేష్, నిసార్, జడ్పీటిసి అజయ్, డీఎంహెచ్‌ఓ ప్రభాకర్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, మహ్మద్, పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో వికలాంగులకు కృత్రిమకాళ్ల పంపిణి

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా చేతన ఫౌండేషన్ రోటరి క్లబ్(ఖమ్మం) సహకారంతో కాగజ్‌నగర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో వికలాంగులకు బుధవారం పట్టణ సీఐ కంప రవీందర్ ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖయ్యుం వికలాంగులకు కృత్రిమకాళ్లను అందజేసిన సందర్భంగా టౌన్‌సిఐ రవీందర్‌కు, పోలీసుశాఖకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు పొన్నాల రమాకాంత్, ప్రధాన కార్యదర్శి జాకీర్, విఠల్, లింగయ్య, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వందేభాతరం గ్రాండ్ ఫైనల్‌కీ పద్మశ్రీ కనక రాజు బృందం

జైనూర్,ప్రభాతవార్త :



ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల్లో ప్రధాన్యత కలిగిన గుస్సాడి నృత్యాలు వందే భారతం కోసం ఎంపికైనట్లు పద్మశ్రీ కనక రాజు తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి, నాగ్‌పూర్‌లో జరిగిన సౌత్ స్థాయి పోటీల్లో పద్మశ్రీ కనక రాజు బృందం ప్రతిభను కనబర్చింది. మంగలవారం ఢిల్లీలో జరిగిన ప్రదర్శనతో ఈ బృందం వందేభారతం గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. 26వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో బృందం నృత్యాలు చేయుటకు ఎంపిక కావడంపై స్థానిక ఆదివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రదర్శనలిచ్చిన బృందంలో పద్మశ్రీ కనక రాజు, టీం లీడర్ కనక సుదర్శన్, కళాకారులు నందు, దేవు, మారు, నగేష్, సుదా, భీము, తదితరులుఉన్నారు.

## వృద్ధులకు స్వెటర్ల పంపిణి

పెంబి,ప్రభాతవార్త :



పెంబి మండల కేంద్రానికి చెందిన పాకాల ఫౌండేషన్ చైర్మన్, నిర్మల్ జిల్లా హాకి అసోసియేషన్ అధ్యక్షుడు, గురుస్వామి పాకాల రామచందర్ మండల కేంద్రంలోని వృద్ధులకు ఉచితంగా స్వేటర్లను అందజేశారు. పెంబిలోని తన నిఆసంలో తన తల్లి రాజమణితో కలిసి తన తండ్రి పాకాల ముత్తన్న స్మారకార్థం వృద్ధులకు చలి తీవ్రతను తట్టుకునేందుకు సహాయంగా ఉంటుందని స్వెటర్లను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా తనదైన శైలిలో మండలంలోని ప్రజలకు అనేక సార్లు సహాయం చేస్తూ తోడుగా నిలస్తున్న పాకాల రామచందర్‌ని వారు చేస్తున్న సేవలను వృద్ధులు కొనియాడారు. ఈ కార్యక్రమలో పెంబి గ్రామ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్‌రావు, ఆమెడ శంకర్, పాకాల భూమరెడ్డి, రాగుల భూమ, లక్ష్మమ్మ, సారంగుల లక్ష్మి, బూరబద్దు సారంగులో రాజు పోరిపెల్లి సాయమ్మ, బేగం బుట్ట ఆశవ్వ, షేక్ అక్బర్, ముత్తాడు లత, ఎక్బాల్ తదితరులు ఉన్నారు.

## హమాలీల నిరవధిక సమ్మెకు రేషన్ డీలర్ల మద్దతు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :



పెంచిన కొత్త హమాలీ కూలీ ధరలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఎనిమిదో రోజుకి చేరుకుంది. ఈ సమ్మె శిభిరాన్ని మండల రేషన్ డీలర్లు సందర్శించి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు దమ్మయ్య, పద్మ, రాజన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం పట్టణంలోని డాడానగర్ అపోస్టల్ డివైన్ గ్రేస్ చర్చ్‌లో సిర్పూర్ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ బట్టల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ బట్టలు పంపిణి చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల మత సామరస్యానికి అన్ని పండుగలకు సమానంగా చూస్తూ అందరికి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తు వారి వారి పండుగ కూడా ప్రధాన్యత కల్పిస్తుందని అలాగే క్రిస్మస్ పండుగను పుస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ బట్టలు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషిచేస్తుందని కేసిఆర్ ప్రభుత్వంలో అన్ని మతాలను గౌరవించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పాస్లర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఇస్సాక్ రాజేందర్, ఉపాధ్యాక్షుడు కీర్తి కుమార్, విజేందర్, ప్రదాన కార్యదర్శి సాంసంగ్, ఉప కార్యదర్శి జాన్ కృపాకర్, దినియేల్, కోశాధికారి ఇమ్మానుయల్, సభ్యులు సుశీల్‌కుమార్, రాజరత్నం, ఆయా చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

## చారిగాం, భట్టుపల్లి గ్రామాల్లో షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :




కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, అహ్తు ఆధ్వర్యంలో షీటీం సేవల వినయోగింపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని చారిగాం, భట్టుపల్లి గ్రామాల్లో మహిళలకు షీటీం సేవలను అవగాహన అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని, షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలోని మహిళలకు, ప్రజలకు షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, తదితర వాటి గురించి వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం.9346987215 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, అహ్తు సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పంచలోహ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం

పెంబి,ప్రభాతవార్త :

మండలంలోని మందపల్లి పెద్దమ్మ తల్లి గుడిలో పంచలోహ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పెద్దమ్మ గుడి శిఖరణ పంచలోహాలతో చేసిన శిఖరాన్ని ప్రతిష్టించారు. అనంతరం హోమ యాగాలను చేసి, మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు గుండవేణి రాజు, చాబంతి, బీమాలింగు, బొజ్జ ముత్యం, భీమరాజు శ్రీనివాస్, ఆలయ పూజారి అర్జన్న, గ్రఆమ సర్పంచ్ సుధాకర్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జీసీడీఓ

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తలమడుగు మండలంలోని ఉమ్రి గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం జీసీడీఓ మెస్రం ఛాయ సందర్శించారు.



ఈసందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే అక్షర జ్యోతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన సామాగ్రిని, వాటి ఉపయోగించే తీరును, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. పాఠశాల టాయిలెట్లు, వంటగది పరిశీలించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయులు సరస్వతి , ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఇరు కుటుంబాలను పరామర్శించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త: మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీధర్‌రెడ్డి తండ్రి రిటైర్ టీచర్ మెరుగు భూమారెడ్డి బుధవారం మరణించారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సావర్గాం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు జాదవ్ హమ్ము నాయక్ తల్లి జాదవ్ గంగుబాయి మరణించారు. బలరాం జాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బలరాంతో పాటు గట్టు నారాయణ, భీంరావు, రమణ, ప్రకాష్, ఇందల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త: మండలంలోని పడిపడితండాలో ఆడే వాచ్యనాయక్ మరణించారు.



బుధవారం పెద్దకర్మను నిర్వహించారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడే గజేందర్ ఆ కార్యక్రమంలో పాల్గొని పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ బుధవారం 66 న్యూట్రిషన్ కిట్లను జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, డాక్టర్ లావణ్య, డాక్టర్ రాజులు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి 90 కిట్లు వచ్చినట్లు హెచ్ఈఓ హరికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, రవికాంత్ రాము, నరేష్, లావణ్య, హారిక, అమ్మి బాయ్, గంగామణి, నాయకులు, బుగ్గారం సర్పంచ్ సుభాష్ పాల్గొన్నారు.



## నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

జైనథ్, ప్రభాతవార్త: ప్రమాణస్వీకారం తెలంగాణలో అమలవుతున్న సమర్థవంతమైన పాలనకు దేశవ్యాప్తంగా విశేషమైన ఆదరణ లభిస్తోందని, మహారాష్ట్ర వాసుల



నుంచి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మంచి స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే జోగురామన్న పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన జైనథ్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు సంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ గొడం వర్షసునీల్, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌యాదవ్‌లతో పాటు సభ్యులతో మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. నూతన పాలక వర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు .కార్యక్రమంలో డీసీసీబీ, గ్రంథాలయ చైర్మన్లు అడ్డి భోజారెడ్డి, రౌత్ మనోహర్, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, గంభీర్‌ఠాక్రే, సతీష్ పవార్ పాల్గొన్నారు.

## కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త: గర్భిణీలు రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి



అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లీబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందించడంతో పాటు మతాశిశు మరణాల నివారణ కోసం ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను ప్రవేశ పెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా రక్త హీనత నమోదువున్న 9 జిల్లాలు ఆదిలాబాద్ జిల్లా ఒకటని, కొత్తగా అమలు చేస్తున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం వల్ల గర్భిణులకు వరంగా మారనుందని చెప్పారు.ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, కలెక్టర్ సిక్తా పట్నాయక్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ పాడి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి 38వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ.... రాబోయే కాలానికి ప్రజలకు సేవలందించేందుకు మరెన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామ గ్రామాన సైతం కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి భిక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

జైనథ్, ప్రభాతవార్త: మండలంలోని దీపాయిగూడ గ్రామంలో ఎంపీటీసీ



కరుణాకర్‌రెడ్డి బుధవారం మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన భిక్షలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి అయ్యన్నగారి భూమయ్య, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే మానాజీ, జిల్లా ఉపాధ్యక్షులు అంటే మాదన్‌రావు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త: ఓదెలలో నేత్రదానం చేసిన ఆరుట్ల నరహరి ఆచార్యులు సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్ నేత్ర, అవయవ, శరీర దానాలపై



అవగాహన కల్పించారు. ఈ సభలో మాజీ సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ.... నరహరి ఆచార్యులు తాను ఉన్నంతకాలం ఇక్కడి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులని అలాగే వారి తదనంతరం నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన మహానుభావులని కొనియాడారు. ఈ సందర్భంగా కుమారులు శ్రీనివాస ఆచార్యులు, నరసింహ ఆచార్యులులకు జ్ఞాపిక, ఐ బ్యాంక్ సర్టిఫికేట్ అందజేసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా హాజరైనా గుదిమల్ల కృష్ణమాచార్యులు(భద్రాచలం దేవస్థానం వేద పండితులు ), సౌమిత్రి మాధవాచార్యులు (రిటైర్డ్ డిఎస్పి) నరహరి ఆచార్యులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్న స్వామి, మల్లికార్జున స్వామి ఆలయ ఈవో బి. సదయ్య, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, సదాశయ ఫౌండేషన్ డాక్టర్ ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు, సంతోష్, సారంగం, డాక్టర్ వేణు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం ప్రజల ఎదురుచూపులు

రామడుగు ప్రభాతవార్త: మండలంలోని వెంకట్రావుపల్లి పరిధిలోని కిష్టంపల్లిలో గత ఐదు రోజులుగా ప్రజలు త్రాగునీటి కోసం అవస్థలు పడుతున్నట్లు ప్రభాతవార్త ప్రతినిధితో పేర్కొన్నారు. గ్రామంలో త్రాగునీటి బావి మోటర్ చెడిపోవడంతో పంచాయితీ పాలకవర్గ సభ్యులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించి అందుబాటులో ఉంచినప్పటికీ పంచాయితి కార్యదర్శి మహేందర్ నిర్లక్ష్యం కారణంగా నేటికి మోటారు బావికి బిగించకపోవడంతో, ప్రజలకు త్రాగునీటి సరఫరాను అందించలేకపోతున్నారని పలువురు పేర్కొన్నారు. కాగా మిషన్ భగీరథ నీరు కొంత సేపు వచ్చినప్పటికి ఆ నీరు వల్ల తమకు సరిపోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ తాగునీటి సమస్యను పరిష్కారించాలని కిష్టంపల్లి గ్రామస్తులు, అధికారులను వేడుకుంటున్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్,సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్ సింగ్ పదవి బాధ్యతలు చేపట్టారు.బుధవారం హైదరాబాద్‌లోని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కార్యాలయంలో,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్,సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ సింగ్‌ని కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు.రవీందర్ సింగ్ స్వీకరించినటువంటి బాధ్యతల్లో విజయం సాధించాలని,మంచి కార్యక్రమాలు చేపట్టాలని,సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అభివృద్ధికి బాటలు వేయలని ఆకాంక్షించారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,రవీందర్ సింగ్ సుదీర్ఘకాలంగా రాజకీయ అనుభవం ఉందని అనేక సార్లు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధిగా గెలుస్తూ వస్తున్నారని తెలిపారు.అందుకే సీఎం కేసిఆర్ వారి సేవలను రాష్ట్ర స్థాయిలో ఉపయోగించుకోవాలని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం జరిగిందని అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,సర్దార్ రవీందర్





సింగ్‌కి మంచి రాజకీయ చరిత్ర ఉందని,ఆయన సేవలను సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో అవసరం ఉందని,గ్రహించిన ముఖ్యమంత్రి కేసిఆర్ చైర్మన్‌గా నియమించడం జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వ వైఖరి వలన రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని, అటువంటి సమయంలో రవీందర్ సింగ్‌కి పదవి బాధ్యతలు అప్పగించడం నిజంగా గొప్ప విషయమని పేర్కొన్నారు.పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు 1500 రైస్ మిల్లులు ఉన్న పరిస్థితుల నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1000కి పైగా కొత్త రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.24 గంటల ఉచిత కరెంటును తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం అందిస్తుందన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్,తనకు అప్పజెప్పిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు,మాజీ మంత్రి రాజేశం గౌడ్,మాజీ ప్రభుత్వ ఆరపెల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాధవేణి శ్రీనివాస్, రూప్ సింగ్,గుంజపడుగు హరిప్రసాద్, వాసాల రమేష్, తిరుపతి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## కళలకు, కళాకారులకు పుట్టినిల్లు కరీంనగర్

**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** కరీంనగర్ కళలకు,కళాకారులకు పుట్టినిల్లు అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం నగరంలోని వెంకటేశ్వర టెంపుల్ వద్ద ప్రముఖ దర్శకుడు మదుసుధన్ రెడ్డి చిత్రికరిస్తున్న, కామెడీ ఓరియంటెడ్ చిత్రానికి ఆయన క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ తెలంగాణ యాసను, భాషను సమైక్య పాలకులు అవమానించారని పేర్కొన్నారు.కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన అనంతరం ఇక్కడి కళాకారుల ప్రతిభ వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం చలనచిత్ర పరిశ్రమలో తెలంగాణ యాస,భాషను ప్రత్యేకంగా చూపిస్తున్నారని వెల్లడించారు.మదుసుధన్ రెడ్డి చిత్రికరిస్తున్న ఈ చిత్రం గొప్ప విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం దర్శకుడు మదుసుధన్ రెడ్డి మాట్లాడుతూ 25రోజుల పాటు,కరీంనగర్ చుట్టు ఉన్న ప్రాంతల్లో ఈ చిత్రాన్ని నిర్మంచనున్నట్లు వెల్లడించారు.ఈ చిత్రంలో స్థానిక కళాకారులకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు.ఈ చిత్రంలో హీరోగా కమెడియన్ సత్యం రాజేష్,హీరోయిన్లుగా సునీత,రియా నటిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిజెపి శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

మొదటి పేజీ తరువాయి...

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** బిజెపి శ్రేణులు పార్టీ సంస్థాగత నిర్మాణానికి, బలోపేతానికి మరింత కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపెల్లి మండలం రేకుర్తి గ్రామంలోని శ్రీ సాయిమహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా, మండల పదాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి శ్రేణులు నిరంతరం పోరాడాలని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి పోలింగ్ బూత్ కమిటీలను, శక్తి కేంద్రాలను మరింత పటిష్టం చేయాలన్నారు. కేసిఆర్ పాలనతో విసిగిపోయిన ప్రజలు,మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కుటుంబ పాలనలో బంధి అయిన తెలంగాణ రాష్ట్ర విముక్తికై, బిజెపి శ్రేణులు నడుము బిగించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాషాయా జెండా ఎగరవేయాడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ విజయవంతం కోసం కృషి చేసిన జిల్లా బిజెపి శ్రేణులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా ఇంచార్జ్ పాపరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరామ కృష్ణ, కట్టంగూరి అనిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, వాసు దేవారెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పాత్రికేయులకు, ప్రముఖులకు హెచ్చరిక**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల తరహాలో బాధ్యతగా వ్యవహరించని సోషల్ మీడియా పట్ల ప్రజలతోపాటు పాత్రికేయులు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పోలీసు అధికారులు, సీనియర్ జర్నలిస్టులు హెచ్చరికలు చేస్తున్నారు. ఒక వార్త ప్రచూరణ చేసి ఆ తరువాత జరిగే ఇతర పరిణామాల పట్ల బాద్యతగా వ్యవహరిస్తున్న సోషల్ మీడియా అనేక సందర్భాలలో బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నట్లు కూడా రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఈ ప్రాంత ఇద్దరు ప్రముఖులు వ్యాఖ్యానించారు. రెండు రోజుల క్రితం టియుడబ్ల్యూజె 143, (ఐజెయు) ఆధ్వర్యంలో గోదావరిఖనిలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్టుల మహాసభలో పాల్గొన్న ఈ ఇద్దరు కూడా సోషల్ మీడియాపై ఆసక్తికరమైన అంశాలను





ఉదహరించారు. పాత్రికేయులు సేకరించే ప్రతి వార్త సమాజ శ్రేయస్సు కోసం ఉండాలని, వార్తలు వాస్తవానికి ప్రతిరూపంగా ప్రజలు భావించాలని అన్నారు. సంచలనాల కోసం కాకుండా పచ్చి నిజాలతో వార్తలు ఉండాలని వారు అన్నారు. తాడు బొంగరం లేని విధంగా సమాజంలో విషం జల్లుతున్న సోషల్ మీడియా పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వారు జర్నలిస్టులను కోరారు. సమాజంలో విష వృక్షంలా సంక్రమిస్తున్న మీడియాను బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు బాధ్యతగా ఎదురు తిరిగి సోషల్ మీడియా దుష్ప్రచారాలను ఖండించాలని అన్నారు. సోషల్ మీడియా ప్రచారాన్ని నియంత్రణ చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌన ంగా ఉండిపోయిందని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఒక అడుగు ముందుకు వేసి మాట్లాడారు. సమాజంలో దుష్ప్రభావం వెదజల్లే సోషల్ మీడియా ప్రభావాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని కూడా వారు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాత్రికేయులు ఇలాంటి చెడు పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటించాలని సూచించారు.

## బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సమీక్ష



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో జిఎం కల్వల నారాయణ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబి తరలింపు, రక్షణ, సివిల్ పనులకు సంబంధించి అధికారులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు జిఎం కల్వల నారాయణ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఓసిపి 5 పీవో కె.చంద్రశేఖర్, ఏజంట్ సైదులు, చిలక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం సివిల్ నవీణ్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, మెనేజర్లు గోవింద రావు, రమేష్, నెహ్రు, అనిల్ గబాలే, డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, ఎస్ఈఈఅండ్ఎం దాసరి శ్రీనివాస్ ఉన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో పిఆర్ఓ విభాగం ఏర్పాటు

**- డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పిఆర్ఓ విభాగాన్ని ఏర్పాటు చేశామని డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం జిల్లా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో పిఆర్ఓ నియామకానికి పరిపాలన అనుమతులు రాగానే నియమించనున్నామని, అప్పటి వరకు శానిటేషన్ సూపర్ వైజర్‌తో తాత్కాలికంగా పిఆర్ఓ విభాగాన్ని ఏర్పాటు చేసి ఒక ఫోన్ నెంబర్ కేటాయించడం జరిగిందని, పిఆర్ఓగా సేవలందించే సిబ్బంది వద్ద సదరు నెంబర్ ఉంటుందని తెలిపారు. జిల్లా ఆసుపత్రి ద్వారా అలందించే వివిధ సేవలపై సమాచారం కోసం పిఆర్ఓ నెంబర్ 7416434891కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సిరిసిల్లక్రైమ్, ప్రభాతవార్త:** బుధవారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులతో పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, ఎస్సీ ఎస్టీ క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసులపై, ఫంక్షనల్ వర్టికల్స్ సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయాలని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ నెంబర్ల గురించి తరచుగా మెజిస్ట్రేట్‌లను మరియు కోర్టు అధికారులను కలిసి, ప్రతిరోజు మానిటర్ చేసి, సీసీ నెంబర్‌లు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీలపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఫోక్సో యాక్ట్ కేసుల్లో క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని తెలిపారు. పనిచేయని సిసి కెమెరాలు వెంటనే బాగు చేయించాలని తెలిపారు. గంజాయి, గుట్కా, అక్రమ రవాణా జరగకుండా విక్రయించకుండా పూర్తిగా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తరుచుగా శిక్షణ తరగతులు నిర్వహించి వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్‌ను పటిష్టంగా అమలు పరుస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 18 మంది అధికారులకు ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ విశ్వప్రసాద్, నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, మొగిలి, వెంకటేష్, బన్సీలాల్, కిరణ్‌కుమార్, ఆర్ఐ రజనీకాంత్, యాదగిరి, ఎస్ఐలు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

